VASANTH KUMAR
Director
QUALITY SERVICE SINCE 1997
Victoria Consultants
Overseas Educational Services
(Australia, Canada, U.K. U.S.A., New Zealand)
: 1-10-3, Ashok Nagar, Hyderabad-20. INDIA
: 91(40) 27628104, 27674007
: victoria.ashoknagar@gmail.com
: //www.victoriaoverseas.com
AAERI MEMBER QEAC No. E334

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL 9685624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 322, పేజీలు - 08
గురువారం, మార్చి 7, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## ఢిల్లీకి చంద్రబాబు.. లెక్క తేలనుందా

- చంద్రబాబు ఢిల్లీ టూర్ ఖరారు
- బీజేపీతో పొత్తుపై క్లారిటీ వచ్చే అవకాశం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నేడు ఢిల్లీ వెళ్లనున్నారు. ఈ మేరకు చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారైనట్లు తెలుగుదేశం పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో పొత్తుల విషయంలో త్వరగా ఓ క్లారిటీకి రావాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఇప్పటికే ఎన్నికల కసరత్తును వేగవంతం చేసిన చంద్రబాబు జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి ప్రచారం సైతం చేస్తున్నారు. అయితే ఢిల్లీ పర్యటన నేపథ్యంలో 6లో

# అవసరాన్ని మించిన సన్నిహితం

## - విమర్శలకు సీఎం రేవంత్ ఎలా సమాధానం ఇస్తారు..?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ కాంగ్రెస్ నాయకుడు కంటే ముందు అచ్చమైన రాజకీయ నాయకుడు అని నిరూపించుకున్నారు. మోదీ పాలనను విమర్శిస్తూ బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనని ప్రచారం చేసి ఎన్నికల్లో ప్రయోజనం పొందిన ఆయన ఇప్పుడు ప్రధాని మోదీ విషయంలో మాత్రం పూర్తిగా యూటర్న్ తీసుకున్నారు. చేవెళ్ల సభలో గుజరాత్ మోడల్ అంటే రైతుల్ని చంపడమేనని ఆరోపించిన సీఎం రేవంత్ రెడ్డి మోదీ వేదికపై ఉన్న స్టేజ్ మీద మాత్రం గుజరాత్ లాగా తెలంగాణను అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీని బడే భాయ్‌గా అభివర్ణించారు.

### ప్రధానితో కాస్త ఎక్కువగానే సన్నిహితంగా మెలిగిన రేవంత్ రెడ్డి

'ప్రధాని మోదీ మాకు పెద్దన్న లాంటి వారు' ప్రధాని నరేంద్ర మోదీ ఆదిలాబాద్ పర్యటనలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్య ఇది. తమకు బీజేపీ మోదీతో మాత్రమే విభేదాలు ఉన్నాయని, ప్రధాని మోదీతో తమకు ఎటువంటి ఇబ్బందులు లేవని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మోదీని వ్యతిరేకిస్తున్నాం అంటే కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్నట్లు కాదని, కేంద్ర ప్రభుత్వం అంటే కేంద్ర మంత్రి వర్గం, ప్రధానమంత్రి ఉంటారు. వారితో రాష్ట్ర ప్రభుత్వానికి సత్సంబంధాలు ఉండాలనే తాము ఆకాంక్షిస్తామని హితవు పలికారు. ఆ తర్వాత నొప్పించకుండా సుతిమెత్తగా తన విన్నపాలను మోడీ ముందు ఉంచారు. ఈ సభలో మాట్లాడుతూనే ప్రధాని అంటే మాకు పెద్దన్న లెక్క, ఆయనతో గొడవ పడతామా అని ప్రధాని మోడీ విషయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవహార శైలిని పరోక్షంగా ఎండగట్టారు. ఇది రేవంత్ రాజకీయ వ్యూహమే అనుకోవచ్చు.

### మోదీతో శత్రుత్వం తెచ్చుకోవడం అంటే ప్రభుత్వంపై ఆశలు వదిలేసుకోవడమే

ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్రాల పర్యటనకు వచ్చింది ఎన్నికల ప్రచారం 6లో

# యూపీ నుంచే బరిలో అన్నాచెల్లెళ్లు

- వరుసగా ఐదుసార్లు రాయబరేలీ నుంచి సోనియా గెలుపు
- 2019 ఎన్నికల్లో అమేధీలో ఓడిపోయిన రాహుల్ గాంధీ
- ప్రత్యక్ష ఎన్నికల్లో తొలిసారి ప్రియాంక గాంధీ



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ సిద్ధమవుతున్నారు. తొలిసారి ఆమె ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీపడనుండగా తన తల్లి సోనియా గాంధీ నియోజకవర్గం రాయబరేలీ నుంచి బరిలోకి దిగనున్నారు. ఈ స్థానం నుంచి మాజీ ప్రధాని ఇందిరా గాంధీ మూడుసార్లు విజయం సాధించారు. తర్వాత సోనియా సైతం ఇదే పార్లమెంట్ స్థానం నుంచి ఎన్నికయ్యారు. ఇక, రాహుల్ గాంధీ అమేధీ నుంచి మళ్లీ పోటీకి సమయాత్తమవుతోన్నట్టు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. గత ఎన్నికల్లో ఈ నియోజకవర్గంలో కేంద్ర మంత్రి స్మృతి ఇరానీ చేతిలో 6లో

# తోక జాడిస్తే కత్తిరించేందుకు కత్తెర నా చేతిలోనే ఉంది

- 40 శాతం ఓట్లతో గెలిచిన ప్రభుత్వాన్ని పడగొడతారా..?
- ప్రభుత్వాన్ని కూలదోసే దమ్ము ఎవరికీ లేదన్న రేవంత్ రెడ్డి
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి మంచిది కాదని వ్యాఖ్య
- భవిష్యత్తులో ప్రధాని కనుక సహకరించకపోతే చాకిరేవు పెడతానని హెచ్చరిక 6లో



# వెలిగొండ పూర్తి చేయడం దేవుడు రాసిన స్క్రిప్ట్

- ప్రాజెక్టును ప్రారంభించిన సీఎం జగన్
- వెలిగొండ ప్రాజెక్టు టన్నెళ్లను ప్రారంభించిన జగన్
- రెండు టన్నెళ్లను ప్రారంభించి జాతికి అంకితం చేసిన సీఎం
- టన్నెళ్లలో ప్రయాణం అద్భుతంగా ఉందన్న జగన్





**ప్రకాశం (ప్రశ్న న్యూస్)** దశాబ్దాల కల నెరవేరింది. మూడు జిల్లాల ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న తరుణం రానే వచ్చింది. దివంగత నేత రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన పూల వెంకటసుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును సీఎం జగన్ ప్రారంభించారు. ప్రాజెక్టులోభాగంగా నిర్మించిన రెండు టన్నెళ్లను వైఎస్ జగన్ ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం సభలో మాట్లాడిన వైఎస్ జగన్, రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో శంకుస్థాపన 6లో

# రైతులకు వ్యవ'సాయం'

## - అన్నదాతల కోసం 'రైతు నేస్తం' ప్రారంభం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో అన్నదాతల సమస్యల పరిష్కారం కోసం "రైతు నేస్తం" అనే వినూత్న కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంతో రైతు వేదికలకు వీడియో కాన్ఫరెన్స్‌ల అనుసంధానం ద్వారా రైతుల సమస్యలను పరిష్కరించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమాన్ని దశలవారీగా మూడేళ్లలో 2601 రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లను స్థాపించనున్నట్టు రేవంత్ రెడ్డి తెలిపారు. కాగా రూ.97 కోట్లతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా మొదటి దశలో 110 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. ఇందుకోసం రూ. 4.07 కోట్ల నిధులను సర్కార్ విడుదల చేసిందన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు రైతులకు 6లో

# రైతు నష్టపోకూడదనేదే ప్రభుత్వ లక్ష్యం

## - అన్నదాతలకు ఇన్ పుట్ సబ్సిడీ విడుదల చేసిన సీఎం జగన్



**అమరావతి (ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో రైతన్నలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని.. వర్షాభావ పరిస్థితులు, ప్రకృతి విపత్తుల వల్ల ఏ రైతూ నష్టపోకూడదనేదే తమ లక్ష్యమని సీఎం జగన్ అన్నారు. వర్షాభావ పరిస్థితుల వల్ల ఖరీఫ్ – 2023లో ఏర్పడిన కరువు సాయంతో పాటు రబీ సీజన్ ఆరంభంలో గతేడాది డిసెంబర్ లో సంభవించిన మిగ్ జాం తుపాను వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు నష్ట పరిహారం విడుదల చేశారు. తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయం నుంచి విపత్తుల వల్ల నష్టపోయిన 11.59 లక్షల మంది రైతుల ఖాతాలకు రూ.1294.58 కోట్ల పరిహారాన్ని బుధవారం బటన్ నొక్కి 6లో

# టానిక్ లిక్కర్ స్కాం

## - వెలుగులోకి మరో లిక్కర్ స్కాం - ఒక్క లైసెన్స్‌తో 11 వైన్ షాపులు - బీఆర్ఎస్ నేతలే ఓనర్స్




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) దేశంలో సంచలనంగా మారిన ఢిల్లీ లిక్కర్ స్కాం వివాదం కొనసాగుతూ ఉండగానే ఇప్పుడు మరో కొత్త లిక్కర్ స్కాం వెలుగులోకి వచ్చింది. గత ప్రభుత్వ పెద్దల అండతో స్పెషల్ జీవోలు విడుదల చేసి మరీ వందల కోట్ల ట్యాక్స్ ఎగవేసిన బడా కుంభకోణం బయటకు వచ్చింది. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో ఉన్న టానిక్ ఎలైట్ వైన్ షాపులో జీఎస్టీ అధికారులు చేపట్టిన సోదాల్లో విస్తుపోయే విషయాలు బయటపడుతున్నాయి. ఏ మద్యం షాపునకు లేని వెసులుబాటు టానిక్‌కు ఉన్నట్టు సోదాల్లో అధికారులు గుర్తించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో టానిక్‌కు ఏ4 ఎలైట్ కింద లైసెన్స్ జారీ చేశారు. అయితే ప్రభుత్వం అధికారికంగా జారీ చేసిన ఒక్క లైసెన్స్ కింద ఏకంగా 11 మద్యం దుకాణాలు నడిపిస్తుండటం గమనార్హం. ప్రస్తుతం నగరంలో టానిక్‌కు 11 ఫ్రాంచైజ్‌లు ఉండగా క్యూ బై టానిక్ పేరుతో మద్యం విక్రయాలు జరుపుతున్నారు. తెలంగాణలో ఏ వైన్ షాప్‌కు లేని ప్రత్యేక అనుమతులు కేవలం టానిక్‌కు మద్యం దుకాణానికి మాత్రమే ఉండటం గమనార్హం. ఈ మేరకు ప్రత్యేక జీవోను కూడా గత ప్రభుత్వం విడుదల చేసింది. టానిక్ వైన్ షాప్‌కి రాష్ట్రంలో ఏ డిపో నుంచైనా మద్యం తీసుకునే వెసులుబాటుతో పాటు దేశంలో ఏ రాష్ట్రం నుంచైనా రకరకాల మద్యం బ్రాండ్లను తెచ్చుకుని టానిక్‌లో విక్రయించుకునేలా అనుమతులు ఇచ్చారు. విదేశీ మద్యం అమ్మకానికి 2016లో గత ప్రభుత్వం ప్రత్యేక జీవోతో అనుమతి ఇవ్వగా 2017లో అమ్మకాలు మొదలు పెట్టారు. అయితే ఏడేళ్లుగా టానిక్ వైన్ షాప్ నిర్వాహకులు వందల కోట్ల రూపాయల ట్యాక్స్ ఎగ్గొట్టినట్లు ప్రాథమికంగా తేలింది. ఇందులో ఎక్సైజ్ శాఖలోని ఉన్నతాధికారితో పాటు ఓ ఐఏఎస్ అధికారి పాత్ర కూడా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఇన్నేళ్ల నుంచి వందల కోట్ల రూపాయల ట్యాక్స్ ఎగ్గొడుతున్నా ఎక్సైజ్ శాఖ, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు పట్టించుకోకపోవడానికి గల కారణాలపై ప్రభుత్వం విచారణ చేపట్టింది. ఇందుకు ప్రధాన కారణం టానిక్ ఎలైట్ వైన్ షాప్ యజమానులుగా బీఆర్ఎస్ పార్టీకి చెందిన రాజ్యసభ సభ్యుడు, ఎమ్మెల్సీ ఉండటమేనని అధికారులు గుర్తించారు. ఏడేళ్ల పాటు మద్యం విక్రయాల లెక్క తీస్తే ఎంత ట్యాక్స్ ఎగ్గొట్టారో బయట పడుతుందని జీఎస్టీ అధికారులు లెక్కలేస్తున్నారు. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాకపోవటంతో బీఆర్ఎస్ నేతలు తమ వాటాలు వేరే వ్యక్తులకు అమ్ముకున్నట్టు సమాచారం. ప్రధానంగా బీఆర్ఎస్ నేతలే టార్గెట్‌గా దాడులు చేయగా యజమానులు వాళ్లు కాదని తేలటంతో అవాక్కవటం అధికారుల వంతైంది. దీంతో టానిక్‌తో పాటు దానికి అనుబంధంగా ఉన్న అన్ని మద్యం షాపుల్లోనూ అధికారులు తనిఖీలు నిర్వహించారు. జీఎస్టీ, వ్యాట్ ఎగవేత కోణాలతో పాటు మద్యం బదిలీ, పన్ను చెల్లించని మద్యం అంశాలను కూడా పరిశీలిస్తున్నారు. ఈ దుకాణం ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు మద్యాన్ని సరఫరా చేస్తున్నట్లు వస్తున్న వార్తల కోణంలోనూ వివరాలు సేకరిస్తున్నట్టు సమాచారం. అయితే తాము మాత్రం నిబంధనలకు లోబడే వ్యాపారం నిర్వహిస్తున్నట్టు టానిక్ సంస్థ చెప్తుండటం గమనార్హం. తమ సంస్థపై వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని వివరణ ఇచ్చింది. ఈ కుంభకోణంలో ఎంత మంది పేర్లు బయటికొస్తాయో ఎన్ని వందల కోట్ల స్కాం బయటపడుతుందో వేచి చూడాల్సిందే.

# మేడారం జాతరకు రికార్డు ఆదాయం

## - 2022 కంటే భారీగా భక్తుల కానుకలు

6లో



# తెలంగాణ సోయి లేనోడు సీఎం కావడం మన ఖర్మ

## - సీఎం రేవంత్ పై కేటీఆర్ సంచలన ట్వీట్



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** సీఎం రేవంత్ కు తెలంగాణ ఆత్మ, రాష్ట్రంపై గౌరవం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. తెలంగాణ సోయి లేనోడు మన సీఎం కావడం మన ఖర్మ తెలంగాణ ఆత్మ గౌరవం విలువ తెలీనోడు సీఎంగా ఉండడం మన దౌర్భాగ్యం అంటూ ట్విట్టర్ వేదికగా ధ్వజమెత్తారు. ప్రధాని మోదీ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మ గౌరవంపై దాడి చేశారని అన్నారు. 'అసలు గోల్ మాల్ గుజరాత్ మోడల్ కు, గోల్డెన్ తెలంగాణ మోడల్ తో పోలికెక్కడిది.? ఘనమైన గంగా జమునా తెహజీబ్ మోడల్ కన్నా గోద్రా అల్లర్ల మోడల్ మీకు నచ్చిందా.? 6లో

## రాజన్న వైన్ షాప్‌పై చర్యలు తీసుకోవాలి

**- బూడిద గణేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి**




**మంథని (ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణ కేంద్రంలో సమయపాలన పాటించకుండా నడుపుతున్న రాజన్న వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ సీఐ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బూడిద గణేష్ మాట్లాడుతూ. నిన్న అనగా మంగళవారం రాత్రి 10 గంటల 19 నిమిషాల వరకు సమయపాలన పాటించకుండా. నిబంధనలను అతిక్రమించి రాజన్న వైన్ షాప్ యాజమాన్యం మద్యం బాటిల్లు విక్రయించారు రాత్రి 10 గంటలకే మూసివేయాల్సిన వైన్ షాపు పది దాటినంకా కూడా మద్యం బాటిల్ విక్రయించారని అన్నారు. ఇట్టి రాజన్న వైన్ షాప్ పై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. ఆయన వెంట వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బావు రవి తదితరులు పాల్గొన్నారు

## మన గూడూరు - మన సునీల్ పాట ఆవిష్కరణ



గూడూరు( ప్రశ్న న్యూస్) తెలుగుదేశం పార్టీ బలపరిచిన అభ్యర్థి పాశిం సునీల్ కుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ కవి రాజు మురళీమోహన్ రాజు రచించిన గేయం బుధవారం గూడూరులోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మన గూడూరు - మన సునీల్ వీడియో సాంగ్ ను పాశిం సునీల్ కుమార్ చేతుల మీదుగా రిలీజ్ చేశారు. ఈ సందర్భంగా పాశం సునీల్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో, గూడూరు ప్రజల అండదండలతో నిత్యం ప్రజా సేవ చేసే అవకాశాన్ని కల్పించాలని కోరారు. రచయిత మురళీమోహన్ రాజు మాట్లాడుతూ పదవిలో ఉన్నా లేకున్నా గూడూరు ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే సునీలన్న సేవలు గూడూరు ప్రజానీకానికి అవసరమని వివరించారు. ఈకార్యక్రమంలో తెలుదేశం పార్టీ నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా, టిడిపి పట్టణ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి నెలిబల్లి భాస్కర్ రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి బిల్లు చెంచు రామయ్య, పట్టపు మురళి, మైనారిటీ నాయకులు షేక్ జహంగీర్, టీఎన్ఎస్ ఎఫ్ రాష్ట్ర నాయకులు అసనాపురం వెంకటేష్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళ శక్తిని ప్రపంచనికి చాటి చెప్పేలా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కృషి చేస్తున్నారు.





**మంథని (ప్రశ్న న్యూస్ )** మహిళ సాధికారత బీజేపీ తోనే సాధ్యం. భారతీయ జనతా పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నారి శక్తి వందన్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా ఈరోజు మంథని పట్టణంలోని బీజేపీ పార్టీ ఆఫీస్ లో శక్తి వందన్ కార్యక్రమం సుమారు 1000 మంది మహిళలతో నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమనికి ముఖ్య అతిధిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్లసునీల్ రెడ్డి పాల్గొన్నారు అనంతరం వారు మాట్లాడుతు. మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మహిళ శక్తి ని ప్రపంచనికి చాటి చెప్పేల ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరిగింది, చట్ట సభలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు, ముద్ర యోజన, జన్ దన్ యోజన, ఆవాస్ యోజన, సూకన్య యోజన, ఉజ్వల యోజన, పోషన్ అభియన్, స్వచ్ఛ భారత్, నారి శక్తి వందన్, గ్రామీణ జీవనోపది మిషన్, జాతీయ గ్రామీణ ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టి, వారి జీవితలలో వెలుగులు నింపారు, మహిళలకు మరింత సహాయ, సహాయకారలు అందలంటే మరో సారి బీజేపీ ప్రభుత్వం రావాలి, ఈసారి పార్లమెంట్ ఎన్నికలో భారీ మెజారిటీ తో బీజేపీ ని గెలిపించాలని మహిళ సోదరి మణులను కోరారు. ఈకార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్, కో కన్వీనర్ మండల అధ్యక్షులు, మహిళ మోర్చా అధ్యక్షులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## 12 రోజుల్లో పెళ్లి పెట్టుకొని

# యువతీ ఆత్మహత్య



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** 12 రోజుల్లో పెళ్లి పెట్టుకొని యువతి సూసైడ్ చేసుకున్న ఘటన గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఆలస్యంగా వెలుగుచూసిన ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. విద్యా శ్రీ(23) కొత్తగూడలోని హాస్టల్లో ఉంటూ గచ్చిబౌలిలోని ఓ ఐటీ కంపెనీలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పనిచేస్తుంది. మార్చి 17న ఆమెకు మ్యారేజ్ ఫిక్స్ అయ్యింది. కాబోయే భర్తతో గురువారం ప్రీవెడ్డింగ్ షూట్ కు వెళ్లాల్సి ఉంది. అయితే సోమవారం విద్యా శ్రీ హాస్టల్ బాత్ రూంలో షవర్ పైప్ కు ఉరేసుకుని సూసైడ్ చేసుకుంది. విషయం తెలుసుకున్న హాస్టల్ నిర్వాహకులు పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి ఎస్ఐ భాను ప్రసాద్, మృతదేహాన్ని పోస్ట్ మార్టంకు పంపించి దర్యాప్తు చేస్తున్నారు.

## జనరిక్ మందులతో అధిక ప్రయోజనం

## జనరిక్ మందులను కొనుగోలు చేయాలి

**- డి సి ఎల్ ఓ రవి రాజశేఖర్**



**గూడూరు( ప్రశ్న న్యూస్ )** తక్కువ ఖర్చుతో అధిక ప్రయోజనం లభించే జనరిక్ మందులను ప్రజలు కొనుగోలు చేసుకోవాలని డివిజనల్ కో ఆపరేటివ్ అధికారి రవి రాజశేఖర్ తెలిపారు. బుధవారం గూడూరు పట్టణంలోని గూడూరు నెం 24 పిఎసిఎస్ కార్యాలయ ఆవరణంలో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాన్ని డీసీఎల్ఓ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిసిఎల్ఓ మాట్లాడుతూ దేశంలో ప్రతి పేదవాడికి ఎలాంటి ఆర్థిక భారం కాకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్య ప్రయోజనం కలిగేలా ప్రధాన మంత్రి జన ఔషధీ కేంద్రాలను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్నారన్నారు. గూడూరు మండలంలోని ప్రజలకు ఉపయోగపడేలా గూడూరు నెం 24 పి ఏ సి ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసేందుకు చైర్మన్ అట్ల శ్రీనివాసులు రెడ్డి,సి ఈ ఓ యనమల. నారాయణల కృషి చేశారన్నారు. ప్రైవేట్ మందుల షాపు నిర్వాహకులు వారి లాభాల కోసం జనరిక్ మందులతో రోగాలు నయం కావని పనిగట్టుకుని అబద్ధపు మాటలు చెప్తున్నారని అవన్నీ వాస్తవాలు కావన్నారు. ప్రవేట్ షాపుల్లో అమ్మే మందులతో పోల్చుకుంటే జనరిక్ మందులు సుమారు 40 నుండి 50 శాతం తక్కువకే లభిస్తాయన్నారు. అనంతరం డి సి ఎల్ ఓ చేతుల మీదుగా తొలిసారిగా జనరిక్ మందులను విక్రయించగా చైర్మన్, సిఈఓ, తదితరులు కొనుగోలు చేశారు. వినియగదారులు జనరిక్ మందుల కొనుగోలుపై ప్రజలకు అవగాహన కల్పించి ఎక్కువ మంది కొనుగోలు చేసేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోగూడూరు నెం 24 పి ఏ సి ఎస్ చైర్మన్ అట్ల శ్రీనివాసులు రెడ్డి, గూడూరు ఎంపిపి బూదూరు గురవయ్య,గూడూరు నెం పి ఏ సి ఎస్ సిఈఓ యనమల నారాయణ,గూడూరు నెం 24 పీ ఏ సి ఎస్ డైరెక్టర్లు మనుబోలు కృష్ణయ్య,రవీంద్ర రాజు,మాజీ ఏ ఎం సి చైర్మన్ బాబురెడ్డి,మాజీ డైరెక్టర్ లు జనార్ధన్ రెడ్డి, మంగలపూరు సర్పంచ్ వసంత రెడ్డి,వైసీపీ నాయుకులు, మిటాత్మకూరు ఉప సర్పంచ్ రమణా రెడ్డి,రమేష్ యాదవ్,చంద్రమోహన్ యాదవ్,దయాకర్ రెడ్డి,సిబ్బంది నారాయణ రెడ్డి,రాజా తదితరులు పాల్గొన్నారు.

# 8 కేజీలు గంజాయి పట్టివేత

## ఇద్దరు ముద్దాయిలు అరెస్టు



**గూడూరు (ప్రశ్న న్యూస్)** తిరుపతి జిల్లా ఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ పటేల్, సెబ్ అడిషనల్ ఎస్పి ఎ. రాజేంద్ర ఆదేశాల మేరకు బుధవారం గూడూరు పట్టణంలోని ఆర్టీసీ సమీపంలో వినాయకుడి గుడి వద్ద గంజాయి తరలిస్తున్న వ్యక్తులను పోలీసులు దాడులు చేసి పట్టుకున్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు సమీపంలోని వినాయకుని గుడి వద్ద బుధవారం ఇద్దరి అనుమానితులను పట్టుకుని, వారి నుంచి 8కి లోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ సీఐ. ఎం. రమేష్ తెలిపారు. ఈ మేరకు విలేకర్లతో మాట్లాడుతూ రోజూవారీ తనిఖీల్లో భాగంగా బస్టాం డ్లో అనుమానం ఉన్న ఇద్దరు వ్యక్తు వి విజయ్ కుమార్, జి. పుగజ్ హెంఘి, వ్యక్తులను అనుమానించి పరిశీలించగా వారి దగ్గర రెండు బ్యాగుల్లో 8 కేజీలు గంజాయి స్వాధీనం చేసుకున్నామని ఆయన తెలిపారు. అనకాపల్లి కి చెందిన అరుణ్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి సదరు గంజాయిని చెన్నై నగరానికి చెందిన కుల్ల ప్రసాద్కు అందజేయడానికి వెళ్లే క్రమంలో పట్టుకోవడం జరిగిందని తెలిపారు. వ్యక్తులపై కేసును నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. సెబ్ సీఐ. ఎం రమేష్, ఎస్పై బ్రహ్మనాయుడు, ఎస్పై మోసెస్, హెచ్ సి ఎం కిరణ్ సింగ్ ఈ సి ఎస్ పి రమేష్ వివన్ ప్రసాద్ ఎం కృష్ణయ్య ఎస్కే గౌస్ బాషా టీజీ ఆనందబాబు జి రాంప్రసాద్ వీరినిఎస్పీ శ్రీ కృష్ణ కాంత్ పటేల్, సెబ్ అడిషనల్ ఎస్పి ఎ. రాజేంద్ర ప్రత్యేకంగా అభినందించారు.

## ఓయూ ఆర్ట్స్ కాలేజి తెలుగు శాఖ హెడ్ ప్రొ.కమలాకర్ శర్మ సన్మానం

**- ఓయూ జేఏసీ, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో**



**ఓయూ (ప్రశ్న న్యూస్)** ఓయూ ఆర్ట్స్ కాలేజీ తెలుగు శాఖ అధ్యక్షులు గా ప్రొ. కమలాకర్ శర్మ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం ఓయూ జేఏసీ, బహుజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ప్రొ.కమలాకర్ శర్మ ని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించటం జరిగింది. ఈ సందర్భంగా వేల్పుల సంజయ్, కొత్తపల్లి తిరుపతిలు మాట్లాడుతూ వందేండ్లు పూర్తి చేసుకున్నా తెలుగు శాఖకు ప్రొ.కమలాకర్ శర్మ అధ్యక్షులు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా కమలాకర్ శర్మ తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధి కొరకు నిరంతరం పాటుపడడమే కాకుండా పరిశోధన లను ప్రోత్సహించడం, పరిశోధక విద్యార్థుల సిద్ధాంత గ్రంథాలను పూర్తి చేయడంలో కూడా వారి అమూల్యమైన సలహాలు, సూచనలు సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హుస్సేన్, తినగిరి శ్రీనివాస్, వెంకటేష్, భాస్కర్, ప్రవీణ్, శ్రీనివాస్, కుమార్, ప్రవీణ్, రంజిత్, గోపాల్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలని

# బీఆర్ఎస్ ధర్నా

**- పంట పొలాలకు ఎస్సారెస్పీ నీటిని అందించాలి**



**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథనిలో బీఆర్ఎస్ శ్రేణుల ధర్నా ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌పార్టీ హామీ ఇచ్చినట్లుగా ఎల్ఆర్ఎస్ ను ఉచితంగా అమలు చేయాలని బీఆర్ఎస్‌పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ మంథని నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ ఆదేశాల మేరకు భీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మంథనిలోని అంబేద్కర్ చౌక్‌లో బీఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు. ఎన్నికలకు ముందు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా అమలు చేస్తామనిచెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీని విస్మరించే ప్రయత్నం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందన్నారు. ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా యాసంగి పంటకు నీళ్ల అందక పంటలు ఎండిపోతున్నాయని, ఎస్సారెస్పీ ఆయకట్టు ప్రాంతంలోని పంటలకు ఎస్సారెస్పీ నీటిని అందించాలన్నారు. రైతుల పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం పాలకులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏనాడు సాగునీరు లేక పంటలు ఎండిపోయిన సందర్భాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని నాయకులు డిమాండ్ చేశారు.

## విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తిసేవే సైన్స్ ఫెయిర్లు: నార్త్ జోన్ ఎసిపి శంకర్ రాజు



సికింద్రాబాద్(ప్రశ్న న్యూస్) విద్యార్థుల లోని సృజనాత్మకతను వెలికి తీయడానికి సైన్స్ ఫెయిర్లు ఎంతగానో ఉపయోగపడతాయని హైదరాబాద్ నార్త్ జోన్ ఎసిపి శంకర్ రాజు అన్నారు. బేగంపేట్ రసూల్ పురాలోని శ్రీ విశ్వభారతి స్కూల్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ ఎక్స్పోను ఏసీపి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రదర్శనను ప్రారంభించారు. ఈ ప్రదర్శనలో విద్యార్థులు తయారుచేసిన సుమారు 150 పైగా మోడల్స్ ను తిలకించి విద్యార్థులను అడిగి వారి నుంచి సమాధానాలు రాబట్టారు. ఈ ప్రదర్శనలో కాలేశ్వరం ప్రాజెక్ట్, కిడ్నీ పని తీరు, ఇస్రో నమూనా, మెదడు పని తీరు, విద్యార్థుల సెటప్ అందర్నీ ఆకట్టుకున్నాయి. ప్రదర్శనలో భాగంగా సుమారు 50 రకాల వివిధ పక్షులు అందరినీ అలరించింది. ఈ ప్రదర్శనను సుమరు 1500 తిలకించడం సంతోషం గా ఉన్నదని శ్రీ విశ్వ భారతి విద్యాసంస్థలు చైర్మన్ డాక్టర్ నిర్మల్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ చైతన్య ఉపాధ్యాయులు, విద్యారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై

# నావంతు కృషి చేస్తా

**- శేరిలింగంపల్లి దండోరా సంఘం ఇంచార్జ్ బంగారం లోకేష్ కుమార్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి గ్రేటర్ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా హైదరాబాద్ సమావేశం ప్రెస్ క్లబ్ లో వ్యవస్థాపక ఫౌండర్ జన్ను కనకరాజు మాదిగ నిర్వహించిన సభకు ముఖ్య అతిథిగా రాష్ట్రా అధ్యక్షులు కోర్రీపల్లీ శ్రీనివాస్ మదిగా హాజరై కమిటీలు ఏర్పాటు చేశారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా సంఘం శేరిలింగంపల్లి నియోజవర్గం ఇంఛార్జిగా బంగారం లోకేష్ కుమార్ ను నియమించారు. ఈ సంధ్బంగా బంగారం లోకేష్ కుమార్ మాట్లాడుతూ, ఎస్సీ,ఎస్టీ.బీసీ. మైనార్టీలు ఏ సమస్య ఉందని నా దృష్టి కి వచ్చిన, నాకు తెలియపరిచిన సమస్య పరిష్కరించే విధంగా పని చేసినందుకు నన్ను గుర్తించి పదవి ఇచ్చినందుకు సంఘ పెద్దలకు ధన్యవాదములు తెలియజేస్తూ నాకు ఇచ్చినటువంటి బాధ్యతను అంబేద్కర్ ఆశయ సాధనకు, అట్టడుగు వర్గాల ప్రజల అభ్యున్నతి, ఆత్మగౌరవం కోసం అహర్నిశలు కృషి చేస్తూ ప్రజా సమస్యలపై నావంతు బాధ్యతగా పరిష్కరించి బాధ్యతగా వ్యవహరిస్తానని బంగారం లోకేష్ కుమార్ మాదిగ ఈ సందర్భంగా తెలిపారు.

## బీసీ వ్యతిరేక పార్టీలకు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఓటు వేయకూడదు

**నారాయణ పేట్ :** బీసీ వ్యతిరేక పార్టీలకు వచ్చే పార్లమెంటు ఎన్నికలలో ఓటు వేయకూడదని బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కోస్గి మండలకేంద్రం లో బీసీ సంక్షేమ సంఘము నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు గొల్ల నర్సిములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశం లో బీసీసేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ, రాజకీయపార్టీలజెండాలు వేరైనా బీసీలను కులాలుగా విడదీసి చట్ట సభలలో బీసీలు అడుగు పెట్టకుండా రాజకీయంగా అణచి వేయడం లోవారి అజెండా ఒక్కటేనని అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సీటు ను అన్ని రాజకీయ పార్టీలు బీసీలకే కేటాయించా లని బీసీ సంక్షేమ సంఘము,బీసీసేన ఆధ్వర్యంలో గత నాలుగు నెలలు గా పార్లమెంట్ వ్యాప్తంగా బీసీ కుల సంఘాల సమావేశా లలో తీర్మానం చేసి అన్ని రాజకీయ పార్టీల ప్రధాన కార్యాలయాలలో బీసీలకే మహబూబ్ నగర్ పార్లమెంట్ సీట్ కేటాయించాలని మెమొరాండాలు అందజేసిన కూడాకాంగ్రెస్, బి ఆర్ స్ పార్టీలు పెట్టుబడిదారులకు పార్లమెంటు సీటు కేటాయించి బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. 2014,,2019 ఎన్నికలలో బిజెపి పార్టీ నుండి పార్లమెంటు సీటు ఆశించి, పార్టీ నిర్ణయాల మేరకు త్యాగం చేసినబండారి శాంతి కుమార్ గారికి బీజేపీ పార్టీ పార్లమెంట్ సీటు కేటాయించా లని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమం లో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భానుచందర్,గొడుగు నర్సిములు,బీసీ నాయకులు, సంగప్ప, రమేష్, రాజు, నవీన్, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాటేస్తున్న కరెంట్ తీగలు

- కాలం చెల్లిన స్తంభాలు - జాడలేని అధికారులు పట్టించుకోని నాయకులు
- ప్రమాదకరంగా ట్రాన్స్‌ఫార్మర్లు బలవుతున్న మూగ జీవాలు - నేలకొరుగనున్న విద్యుత్ స్తంభాలు
- నిద్ర మత్తులో విద్యుత్ వ్యవస్థ - ఇదీ మదీనగూడలో నెలకొన్న దృశ్యాలు







**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కంచె చేను మేసిన చందంగా విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం...పట్టించుకోని నాయకుల వల్ల ప్రజల, మూగ జీవాల ప్రాణాలకు సంకటంగా మారింది. ఓవైపు ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్ అందించాలని భావిస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరా ఎలావున్నా..కాలం చెల్లిన కరెంట్ తీగలతో ప్రాణాలు హరీమంటున్నాయి.. జనావాసాల మధ్య వంగిపోయి ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్తంభాలు..కంచె లేని ట్రాన్స్‌ఫార్మర్ల వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు...కాలం చెల్లిన తీగలతో ప్రమాదాకరంగ విద్యుత్ జంక్షన్లతో బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళదీస్తున్నారు. అయినప్పటికీ విద్యుత్ అధికారుల్లో చలనం రావడం లేదు. విద్యుత్ సరఫరా వ్యవస్థలో నిర్మాణ, నిర్వహణ లోపాలు ప్రజల పాలిట శాపాలుగా మారుతున్నాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మదీనగూడ గ్రామంలో జనావాసాల మధ్య తుప్పుపట్టిన వైర్లు, స్తంభాలు ఉండడంతో ప్రజలు బెంబోలేత్తిపోతున్నరు. ఇక మూగజీవాలా పరిస్థితి అయోమయం, చిన్న మాదిరి గాలి వానా వస్తేనే స్తంభాలు కూలిపోతున్నాయి. అలాగే కాలం చెల్లిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మలర్లు, స్తంభాలు ప్రమాదకరంగా మారడంతో పలుమార్లు విద్యుదాఘాతానికి కారణమవుతూ ప్రాణ, ఆస్తి నష్టం జరిగిన సంఘటనలు అనేకం ఉన్నాయి.ఇలాంటి ఘటనలు చోటుచేసుకున్న సందర్భంలోనే హడావిడి చేసి, చేతులు దులుపుకుంటున్న అధికార యంత్రాంగం పటిష్ఠమైన చర్యలు తీసుకోవడంలో మాత్రం పూర్తిగా విఫలమవుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వర్షాకాలం వచ్చేది వర్షాకాలం ఏ చిన్న పాటి నిర్లక్ష్యం వహించినా విద్యుత్ షాక్‌కు మూల్యం చెల్లిం చాల్సి ఉంటుందని స్థానిక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ సరఫరా చేసే స్తంభాలు,తీగలను శాశ్వత ప్రాతిపదికన పటిష్టం చేయకపోవడంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని పలువురు వాపోతున్నారు.

## అధికారుల పర్యవేక్షణ లోపం..

కొత్తగా లైన్లు వేసే సమయం లోనే అధికారులు పక్కాగా పర్య వేక్షించి, నిబంధనల మేరకు పనులు పటిష్ఠంగా చేయించాలి. ఎక్కడైనా నియంత్రికల కింద ఉన్నట్లయితే వాటిని వెంటనే తొలగించాలి. జనజీవన ప్రాంతాల్లో వేలాడుతున్న లైన్లకు సాధ్యమైనంత త్వరగా అదనపు స్తంభాలు పాతించాలి.వర్షాకాలం ఆరంభం కాగానే నియోజకవర్గంలో చాటింపు వేయించి, స్తంభాలు,ట్రాన్స్‌పార్మర్‌ల వద్ద జాగ్రత్తగా ఉండాలని ప్రచారం చేయాలి. అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి సిబ్బందిని అప్రమత్తం చేస్తే ప్రమాదాలు, ఆస్తినష్టానికి అడ్డుకట్ట వేయడానికి అవకాశం ఉంటుంది. తగిన జాగ్రత్తలు తీసుకోకుండా విద్యుత్ స్తంభాలను పాతేస్తుండడంతో తేలికపాటి గాలివానకే కూలిపో తున్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.జవసలమద్య వున్న గల ట్రాన్స్‌పార్మర్ చుట్టూ రక్షణ కవచం తప్పనిసరిగా వేయాలి. ఇకనైన విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## కోట ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగిన సరస్వతి పూజ కార్యక్రమం

**నందికొట్కూరు :** నందికొట్కూరు పట్టణంలోని స్థానిక బైరెడ్డి నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోట నందు పదవ తరగతి విద్యార్థుల కొరకు ప్రతి సంవత్సరం జరుగుతున్నట్లుగానే ఈ రోజు సరస్వతి పూజ కార్యక్రమం పూజారి వంశీ స్వామి సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనాథ్ పెరుమాళ్ళ ఆద్వర్యంలో నిర్వహించిన ఈ వీడ్కోలు కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సలీం భాష విద్యార్థులకు దిశా నిర్దేశనం చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ క్రమశిక్షణ కలిగి ఉంటేనే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారని, చిన్న వయస్సులో చెడు వ్యసనాలకు లోను కాకూడదని పేర్కొన్నారు. పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ మద్దిలేటి ఆచారి మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో విద్యార్థులు సెల్ ఫోన్ లకు బానిస అవుతున్నారని దాని వల్ల చదువు పాడవుతుంది అని సెల్ ఫోన్ లు పక్కన పెట్టి చదువుపై దృష్టి పెట్టాలని తద్వారా పదవ తరగతి లో మంచి ఫలితాలు సాధించాలని కోరారు. తదనంతరము పాఠశాల ఉపాధ్యాయులు సబ్జెక్ట్ వారిగా విద్యార్థులకు సలహాలు సూచనలు చేశారు.తర్వాత పదవ తరగతి విద్యార్థులకు ముఖ్య అతిథులు హాల్ టికెట్ లు పంపిణీ చేశారు.అలాగే ఓం శాంతి సంస్థ ప్రతినిధి గోపాల్ ఆర్థిక సౌజన్యంతో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు పెన్నులు బహూకరించారు.తరవాత నిర్వాహక కమిటీ వారు విద్యార్థులకు మిఠాయి పంపిణీ చేశారు.తర్వాత విద్యార్థులు కాసేపు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.చివరగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను విద్యార్థులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాలమ్మ, అరుణా విజయ భారతి, లలితమ్మ, సరోజినీ దేవి, శంషాద్ బేగం,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, శ్రీనాథ్, మల్లికార్జున రెడ్డి, నాగ శేషులు, రికార్డు సహాయకులు మురళీ కృష్ణ, యోగా ఇన్స్ట్రక్చర్ సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గూడూరులో పోటెత్తిన పసుపు సైన్యం

- వైసీపీ పాలనలో రాష్ట్రం సర్వనాశనం
- యువతను పెడదోవ పట్టించిన ఘనత జగన్ దే
- పరిశ్రమలతో యువతకు ఉపాధి కల్పిస్తాం
- వలస ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రోత్సహించొద్దు
- వాలంటీర్లకు నెలకు రూ. పదివేలు జీతం
- మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ పిలుపు
- గూడూరులో 2వేల మందితో భారీ ర్యాలీ
- 500 మంది యువత టీడీపీలో చేరిక







**గూడూరు ( ప్రశ్న న్యూస్)** గూడూరు టవర్ క్లాక్ నుండి తేదేపా కార్యాలయం వరకు ఎటూ చూసినా జనమే.. ఎక్కడ విన్నా పాశిం సునీల్ కుమార్ మాటే.మండుంటెడను సైతం లెక్కచేయకుండా తమ అభిమాన నాయకుడి కోసం క్యూ కట్టిన జనప్రవాహం. పాశం సునీల్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు.పాశిం సునీల్ కుమార్ కు జనం నీరాజనంగూడూరు పట్టణంలోని టవర్ క్లాక్ నుండి తేదేపా కార్యాలయం వరకు భారీ ర్యాలీ కార్యక్రమం సూపర్ హిట్ అయింది. ఊహించని దాని కంటే తేదేపా శ్రేణులు, కార్యకర్తలు,అభిమానులు , మహిళలు,తండోపతండాలుగా తరలివచ్చారు. ఇసుకేస్తే రాలనంత జనాన్ని చూసి తేదేపా ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సైతం కొత్త ఉత్సాహంతో కనడపడ్డారు.ప్రసంగంలో అభిమానులను ఉర్రూతూలుగించే పంచ్‌లు, ప్రాసలతో తేదేపా క్యాడర్‌లో జోష్ నింపారు. పాశిం సునీల్ కుమార్ పురిటిగడ్డ అయిన గూడూరు లో జనం ఆయనకు నీరాజనం పట్టారు. వైసీపీ అసమర్థ, అరాచక పాలనతో రాష్ట్రం సర్వ నాశనమైందని మాజీ ఎమ్మెల్యే, గూడూరు నియోజకవర్గ టీడీపీ-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ధ్వజమెత్తారు. బుధవారం గూడూరు పట్టణంలో 2వేల మంది టీడీపీ-జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలతో టవర్ క్లాక్ సెంటర్ నుండి టీడీపీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కటకరాజా వీధిలో జహంగీర్, నాలి మధుసూదన్ యాదవ్, బత్తిన ప్రణీత్ యాదవ్, మువ్వా చరణ్ మిత్రబృందం ఆధ్వర్యంలో క్రేన్ తో భారీ గజమాలను వేసి మాజీ ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఓపెన్ టాప్ వాహనంలో మాజీ ఎమ్మెల్యే ర్యాలీలో పాల్గొన్నారు. నాయకులందరూ కలిసి గమళ్లపాలెంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం టీడీపీ కార్యాలయంలో పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సదస్సులో మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ మాట్లాడారు. ఐదేళ్ల పాటు వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. మళ్లీ రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనించాలంటే చంద్రబాబును సీఎం చేసుకోవాలన్నారు. ఆత్మస్థైర్యాన్ని కోల్పోయే పరిస్థితుల్లో పవన్ మద్దతు మరువలేనిదని జనసైనికుల కరతాళ ధ్వనుల నడుమ అన్నారు. నియోజకవర్గంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. బీసీలకు 50 ఎళ్లకే పింఛన్ వసతి కల్పిస్తామని ప్రకటించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అధికారంలోకి వస్తే పదివేలు జీతం ఇస్తామనివాలంటీర్లకు హామీ ఇస్తున్నామన్నారు. ఎన్నికలలో అత్యుత్సాహం ప్రదర్శించవద్దన్నారు. వాలంటీర్లను మా సొంత కుటుంబ సభ్యులుగా భావిస్తామన్నారు. వాలంటీర్ వ్యవస్థను తొలగించే పరిస్థితి లేదన్నారు. ఎన్నికల్లో తటస్థ వైఖరితో ఉండాలని కోరారు. ఈ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. ఆరిపోయిన లైట్లు వెలిగించే పరిస్థితి కూడా లేదన్నారు. యువతను పెడదోవ పట్టించిన ఘనత వైసీకే దక్కిందన్నారు. ఈసారి ఏర్పడే ప్రభుత్వానికి యువత మద్దతు అవసరన్నారు. వలస ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రోత్సహించొద్దని యువతను కోరారు. నియోజకవర్గంలో పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి కల్పిస్తామన్నారు. నియోజకవర్గ పరిధిలో 9 కోట్ల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ అందించామని గుర్తు చేశారు. తనను కుటుంబ సభ్యుడిగా భావించాలని కోరారు. ఆపదలో, కష్టాల్లో మీకు వెన్నంటి ఉంటానన్నారు. అలాగే సుఖం లోనూతోడుంటానన్నారు. నియోజకవర్గ ప్రజలు సునీల్ ఒక కుటుంబ సభ్యుడిగా భావించాలని కోరారు. సచివాలయాలను సైతం తాకట్టు పెట్టిన ఘనత జగన్ దేనన్నారు. పుట్టబోయే బిడ్డపై కూడా రూ. 3.5 లక్షలు అప్పు ఉండేలా ఈ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే చంద్రబాబు ప్రవేశ పెట్టిన విదేశీ విద్య రుణ సౌకర్యాన్ని కూడా ఈ ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, కుటుంబంలో అందరికీ అమ్మ ఒడి, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి 3వేలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు విరివిగా రుణాలు, పెళ్లి కానుక, వీదేశీ విద్య రుణాలు తదితర పథకాలను అందిస్తామని తెలిపారు. పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసిన షేక్. జహంగీర్, యువతకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గూడూరు నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరీముల్లా మాట్లాడుతూయువతకు ప్రపంచాన్ని తలకిందులు చేసే శక్తి ఉందన్నారు. సమయం తక్కువ ఉందని, విలువైన సమయం, శక్తిని సునీలన్న గెలుపే లక్ష్యంగా ఉపయోగించాలన్నారు. లక్ష ఓట్ల మెజారితో గెలిపించి అమరావతికి పంపించాలన్నారు. యుద్ధమే శరణ్యమన్నారు. సైనికుల్లా పనిచేయాలన్నారు. టీడీపీ సూళ్లూరుపేట నియోజకవర్గ నాయకులు, టీడీపీ తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీపతి బాబు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అరాచకాలతో యువత ఆశలు నిర్వీర్యం అయ్యాయన్నారు. నిరుద్యోగ సమస్య అధికమైందన్నారు. దీంతో యువత తండోపతండాలుగా టీడీపీకి తరలివస్తున్నారన్నారు. కుటుంబాలు బాగుండాలన్నా, గ్రామాలు బాగుపడాలన్నా చంద్రబాబును సీఎం చేసుకోవాలన్నారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధికి సునీల్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించుకుని మంత్రిగా చేసుకోవాలని పిలుపునిచ్చారు. 500 మంది యువత టీడీపీలో చేరిక గూడూరు పట్టణంలోని గమళ్లపాలెం టీడీపీ కార్యాలయంలో బుధవారం షేక్. జహంగీర్, నాలి మధుసూధన్ యాదవ్, మువ్వా చరణ్, బత్తిన ప్రణీత్ యాదవ్ ల ఆధ్వర్యంలో 500 మంది ఇతర పార్టీల నాయకులు, కార్యకర్తలు టీడీపీలో చేరారు. పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్ పసుపులేటి సిద్ధయ్య నాయుడు తోపాటు గూడూరు, చిల్లకూరు మండలాల నుండి సుమారు 500 మంది యువత టీడీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే పార్టీలో చేరిన యువతకు టీడీపీ కండువాలు కప్పి మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, మైనారిటీ నాయకులు షేక్. జహంగీర్, ముమ్మడి వెంకటేశ్వర్లు, ఆర్ఎస్కే సద్దాం హుస్సేన్, వేముల సునీల్, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు హసనాపురం వెంకటేష్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్ఆర్ఎస్‌పై భగ్గుమన్న బీఆర్ఎస్ శ్రేణులు
# రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు



**హైదరాబాద్ :** గతంలో ఎల్ఆర్ఎస్ వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు..ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హోరె త్తించారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరపున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు.

# అయోధ్యకు వెలుతున్నారా.. ఐతే ఈ సూచన పాటించండి

**హైదరాబాద్ :** ట్రైన్ సమయం కంటే ఒక రెండు గంటల ముందు వెళ్ళండి స్టేషన్ లో ఆధార్ కార్డు చూపిస్తే మనకు ఒక ఐడి కార్డు ఇస్తారు ఆ ఐడి కార్డు ఉంటేనే ట్రైన్ లోకి అనుమతి...ట్రైన్ లో మనకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం ఇస్తారు కానీ కూరలో ఉప్పు తక్కువ ఉంటుంది కాబట్టి ఉప్పు వెంట తెచ్చుకోండి, వంట నార్త్ వాళ్ళ లాగా ఉంటుంది. తెచ్చుకునే వాళ్ళు పచ్చల్లు తెచ్చుకోండి...మనకు ట్రైన్ లో బెడ్ షీట్, దుప్పటి, దిండు వాళ్లే ఇస్తున్నారు. ట్రైన్ లో వసతిలో ముఖ్యంగా చద్దర్లు వాళ్లే ఇస్తారు కాబట్టి ఎక్కువ తక్కువ తెచ్చుకోకండి. ట్రైన్ కూడా చాలా నీట్ గా మెయింటైన్ చేస్తున్నారు.ట్రైన్ లో వెళ్తున్న రామభక్తులకు ఎఎ్ఖ కంటే ఎక్కువ భద్రత ఇస్తున్నారు పోలీసులు. ట్రైన్ ఆగే స్టేషన్ లలో పోలీస్ లు ప్రతి భోగి దగ్గర ఎవరు ఎక్కకుండా, ఎవరు దిగకుండా పహారా కాస్తున్నరు. మనల్ని అయోధ్య కి 16 కిలోమీటర్ దూరంలో ఉన్న సాలర్ పూర్ దింపుతున్నారు. అక్కడి నుండి మనల్ని బస్సు లో (ఫ్రీ) తీసుకెళ్లి అయోధ్య కు 3,4 కిలోమీటర్ దూరంలో మనకు ఏర్పాటు చేసిన వసతి దగ్గర దింపుతారు...అక్కడ మనకు 200 మందికి కలపి ఒక హాల్ ఏర్పాటు చేసారు. మగవారికి, ఆడవారికి వేర్వేరు. ఆ వసతి ఏర్పాటు చేసిన హాల్ లోపలికి వెళ్ళడానికి ఐడి కార్డు తప్పనిసరి. ఆ హాల్ లో 200 బెడ్లు, బెడ్ షీట్, దుప్పటి, దిండు ఇస్తున్నారు మరియు బాత్రూం, వాష్రూమ్ ఏర్పాటు చేసారు..ఎవరి దర్శనానికి వారు వెళ్లడమే ప్రత్యేక దర్శనం అంటూ ఏమి లేదు... ఎంత మంది ఉన్న 2గంటల లోపు ఆ రామయ్య దర్శనం మనకు అవుతుంది... రామ్ మందిర్ దర్శనం కంటే ముందు హనుమాన్ గర్హి (హనుమంతుని ఇల్లు) దర్శనం చేసుకొని వెళ్తే బాగుంటుంది.గుడికి వెళ్లే దారిలో చాలా మంది దొంగలు ఉన్నారు కాబట్టి జాగ్రత్తగా ఉండండి, వెండి, బంగారం మరియు ఇతర విలువైన వస్తువులు తిసుకురాకపోవడం ఉత్తమం..ఇంత పెద్ద ఎత్తున ప్రజలు వస్తున్నందున దొంగలు కలిసిపోయారు జనాలలో..దర్శనం చేసుకున్న తర్వాత చాలా సమయం ఉంటుంది వెళ్లాలనుకున్న వారు కాశి లేదా లోకల్ టెంపుల్స్ తిరిగి రావచ్చు మళ్ళీ తరావతి రోజు ట్రైన్ సమయం కంటే 2 గంటల ముందు మనకు వసతి ఏర్పాటు చేసిన స్థలానికి బస్సు లు వస్తాయి... ఆ బస్సులు మళ్ళీ తిరిగి మనల్ని సాలర్ పూర్ రైల్వే స్టేషన్ దగ్గర దింపుతారు...తిరిగి ట్రైన్ ఎక్కేటప్పుడు ఐడి కార్డు కూడా తప్పనిసరిగా అడుగుతున్నారు. కాబట్టి ఎట్టి పరిస్థితిలోనూ ఐడి కార్డును పోగొట్టకూడదు. ఐడి కార్డు మనకు ట్రైన్ టికెట్...ఇక ట్రైన్ ఎక్కిన తర్వాత అంత సేమ్ టు సేమ్ మళ్ళీ తిరిగి మనల్ని మనం ఎక్కిన స్టేషన్ లో దింపుతారు. బంగారం మాత్రం ఎవరు తీసుకురావద్దు. మహిళలు దర్శనానికి వెళ్ళేటప్పుడు మంగళ సూత్రం కవర్ అయ్యేలా కొంగు వేసుకోవాలిరోజూ పెద్దసంఖ్యలో జనం వస్తున్నారు. మీరు ఏదైనా కంప్లైంట్ ఇచ్చినా తీసుకునే స్టేజ్ లో పోలీస్ వ్యవస్థ ఉండదు.మనమే జాగ్రత్త పడడం మంచిది. సొంత నిర్ణయాలు తీసుకోకుండా గ్రూప్ గా ఉండండి. బాల రాముని దర్శనం చేసుకొని రండి.

# అక్రమ నిర్మాణాలపై చర్యలకు చేతులెత్తేసిన ఏసిపి గిరిరాజ్

- అక్రమ నిర్మాణాలను కూల్చివేయడంలో పూర్తి బాధ్యతారాహిత్యం
- సిబ్బందిని నియంత్రించడంలో ముప్పు తిప్పలు పడుతున్న ఏసీపి గిరిరాజ్
- నోటీసులు ఇచ్చినా కూడా అధికారులకి వివరాలు ఇవ్వని టౌన్ ప్లానింగ్ న్యాక్ ఇంజనీర్లు, సిబ్బంది
- అధికారులను లెక్క చేయలేని టౌన్ ప్లానింగ్ న్యాక్ ఇంజనీర్లు, సిబ్బంది









**నాచారం (ప్రశ్న న్యూస్)** కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారుల బాధ్యతారాహిత్యం అంతా ఇంతా కాదు అధికారులు లంచాలు తీసుకొని అక్రమ నిర్మాణాలను భారీగా ప్రోత్సహిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన ఏసీపీ గిరిరాజ్ కూల్చివేతలు చేయకపోవడం వెనక లంచాలే కారణమని స్థానికులు మండిపడుతున్నారు. ఇలాంటి అవినీతి అధికారులపై జిహెచ్ఎంసి ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అవినీతిని ప్రోత్సహిస్తున్న అధికారులను ఉపేక్షించకూడదని వాళ్లు సూచిస్తున్నారు. అవినీతి, అక్రమాలు కాప్రా సర్కిల్ పరిధిలో ఎక్కడపడితే అక్కడ జరుగుతున్నాయని మల్లాపూర్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు, అక్రమ సెల్లార్లు అక్రమ అంతస్తులు ఎక్కడ చూసినా కనిపిస్తున్నాయని స్థానికులు మండిపడుతున్నారు. అశోక్ నగర్ పరిధిలో వెలసిన ఈ అక్రమ నిర్మాణాలపై పత్రికలో కథనాలు వచ్చిన ఏసీపీ గిరిరాజ్ ఇప్పటి వరకు కూల్చివేతలు చేయకపోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. అధికారి నిర్లక్ష్యం వల్లనే జిహెచ్ఎంసి ఆదాయంకి భారీగా గండి పడుతుందని విజిలెన్స్ విచారణ చేపిస్తే పూర్తిస్థాయి వాస్తవాలు బయటికి వస్తాయని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### సిబ్బంది పై పట్టు సాధించాలేని ఏసీపీ..

కాప్రా సర్కిల్ ఏసిపి గిరిరాజ్ కు టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఏమాత్రం సహకరించడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో జరిగిన అక్రమ నిర్మాణాలకు ఎన్ని నోటీసులు ఇచ్చారో సిబ్బంది వద్ద ఎలాంటి సమాచారం లేదు. అసలు ఇచ్చారో లేదో కూడా సమాచారం లేదని న్యాక్ ఇంజనీర్లు సిబ్బంది అవినీతి వల్ల కాప్రా సర్కిల్ అధికారులకు అవినీతి మరకలు అంటుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. సిబ్బంది నిర్లక్ష్యం బాధ్యతారాహిత్యంతో కాప్రా సర్కిల్ పరిధిలో ఎంత అవినీతి చోటు చేసుకుందో అర్థం చేసుకోవచ్చు. ఇక న్యాక్ ఇంజనీర్లు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కొంతమంది న్యాక్ ఇంజనీర్లు ప్రత్యేకంగా సెటిల్మెంట్ చేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. న్యాక్ ఇంజనీర్లు నోటీసులు జారీ చేయకుండా అక్రమ నిర్మాణ దారులతో అమ్యామ్యాలతో సెటిల్మెంట్లకు పాల్పడి ఏసీపీకి సమాచారం ఇవ్వడం లేదని దానితో ఏసీపి కి నోటీసులు ఇచ్చారో లేదో కూడా తెలుసుకోలేని దుస్థితి ఏర్పడింది. సిబ్బందిపై అజమాయిషి చూపించవలసిన ఎసిపి వాళ్ళని నియంత్రించడంలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. కిందిస్థాయి సిబ్బందిని కంట్రోల్ చేయలేని ఎసిపి ఇక సర్కిల్ ను ఏ విధంగా కంట్రోల్ చేస్తారని వెంటనే ఏసీపీ పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో జిహెచ్ఎంసి ఆదాయం పూర్తిగా అధికారుల సిబ్బంది జేబులోకి వెళ్తుందని ప్రజలు జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ కు సూచిస్తున్నారు.

# పెద్దమ్మతల్లి దేవాలయ 25వ వార్షికోత్సవ, కళ్యాణ మహోత్సవానికి ఆహ్వానం

- ఒకటవ పందేన వాడ ముదిరాజ్ కులపెద్దల ఆహ్వానం - ధర్పల్లి లో మూడురోజులు కొనసాగనున్న పండగ





ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండలంలో గత కొన్ని సంవత్సరాలనుండి కన్నుల పండగగా జరుపుకునే పెద్దమ్మ తల్లి వార్షికోత్సవ, కల్యాణ మహోత్సవం 24 సంవత్సరాలు పూర్తి చేసుకుని 25 వ సిల్వర్ జూబ్లీ మహోస్తవం లోకి అడుగులు వేస్తు జాతర కొనసాగే శ్రీ పెద్ది రాజు సహిత పెద్దమ్మ తల్లి దేవాలయ 25 వ వార్షికోత్సవ, కల్యాణ మహోత్సవ నికి ముదిరాజ్ సంఘం ఒకటవ పందెన వాడ కుల పెద్దలు ధర్పల్లి ఎమ్మార్వో మాలతి, ధర్పల్లి ఎస్ ఐ వంశీకృష్ణ రెడ్డి ని పెద్దమ్మ తల్లి మహోత్సవానికి సాదరంగా ఆహ్వానిస్తూ ఆహ్వాన పత్రికను అందచేసారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మచ్చరఘురామ్, మచ్చ బుచ్చన్న, బోన్ల లక్ష్మీ నర్సయ్య, గడ్డం అశోక్, టప్పు గంగాధర్, ఆటో గంగాధర్, మచ్చ సుధాకర్, గంగ రాజ్యం, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టపైనా విచారణ జరుపుతాం

- త్వరలో బీఆర్ఎస్ ఖాళీ అన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



భువనగిరి (ప్రశ్న న్యూస్) గత ప్రభుత్వ పలు పథకాలు, పనులపై ఇప్పటికే విచారణ జరుగుతుండగా మరికొన్నింటిపై కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారించింది. ఈ నేపథ్యంలో రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. యాదగిరిగుట్ట నిర్మాణంపై విచారణ చేయిస్తామని స్పష్టం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్రెడ్డి మాట్లాడుతూ నాలుగు నెలల్లో ప్రభుత్వ ప్రతిష్ఠ దిగజార్చారని ప్రతిపక్ష నేతలు కామెంట్స్చేస్తున్నారని కానీ, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని, కాంగ్రెస్ప్రభుత్వంతో అన్ని వర్గాల వారు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణంలో ఎవరికీ ఇబ్బందులు కలగకుండా రహదారి నిర్మాణం ఉంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిందని ధ్వజమెత్తారు. ఎన్నికల నోటిఫికేషన్ రాబోతుందని అభివృద్ధి కార్యక్రమాలు ప్లాన్చేసుకుంటున్నామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. గత ప్రభుత్వం మొత్తం సంపదను దోచుకుని తిన్నదని బీఆర్ఎస్పై విమర్శలు చేశారు. గత ప్రభుత్వం 6 వేల స్కూల్స్మూసి వేసిందని మండిపడ్డారు. కానీ, కాంగ్రెస్ప్రభుత్వం వచ్చిన మూడు నెలల్లోనే 30 వేల ఉద్యోగాలు ఇచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు వేశామని చెప్పుకొచ్చారు. నిరుద్యోగుల కోసం గ్రూప్1, డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామన్నారు మంత్రి కోమటిరెడ్డి. పద్ధతి ప్రకారం ఉద్యోగ నియామకాలు జరుగుతున్నాయన్నారు. లోక్?సభ ఎన్నికల్లో బీఆర్ఎస్పార్టీకి ఒక్క సీటు కూడా రాదని మంత్రి కోమటిరెడ్డి జోస్యం చెప్పారు. కాంగ్రెస్పార్టీ అత్యధిక లోక్సభ సీట్లు గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 13 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటుందన్నారు. రెండు అసెంబ్లీ సమావేశాలకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాలేదని ధ్వజమెత్తారు. ఆర్ఆర్ఆర్ అలైన్మెంట్పై మార్పులు చేర్పులు ఉంటాయని తెలిపారు. యాదగిరి గుట్ట దేవస్థానం నిర్మాణంపై కూడా విచారణ చేయిస్తామని మంత్రి కోమటిరెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్పార్టీ ఖాళీ అయిందని, ఆ పార్టీ వాళ్లే తమను అభినందిస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్పార్టీ కార్యకర్తలు లోక్సభ ఎన్నికల్లో కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. రాహుల్గాంధీ తెలంగాణ నుంచి పోటీ చేస్తే ప్రజలు కచ్చితంగా గెలిపిస్తారని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.

## జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు మరొకసారి పరిశీలించండి

- రానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నాం
- స్టార్ క్యాంపెయినర్, వివిధ రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తప్పక అనుసరించాలి
- కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి. లక్ష్మీ



**తిరుపతి** జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను మరొకసారి ఈఆర్ఓ లు వారి పరిధిలో సరి చూసుకోవాలని, రానున్న సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధంగా ఏర్పాట్లు చేపడుతున్నామని కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా జి. లక్ష్మీ శ పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరం నందు కలెక్టర్ గారి ఆధ్వర్యంలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్, ఎన్నికల సన్నద్ధత పైగుర్తింపు పొందిన రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని, అయినప్పటికీ మరొకసారి ఈఆర్ఓ లు సరి చూసుకోవాలని తెలిపారు. అలాగే అభ్యర్థి నామినేషన్ వేసే వారి నుండి కొత్తగా ఫ్రెష్ కుల ధృవీకరణ పత్రాలను అడగాల్సిన అవసరం లేదని గతంలో ఆం.ప్ర రాష్ట్రంలో మంజూరు చేసిన ఇంటిగ్రేటెడ్ కుల ధృవీకరణ పత్రం వాటిని ఆమోదించాలని సూచించారు. రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా కి టైర్స్ సింబల్, భారతీయ యోజన రైతు పార్టీకి వాటర్ ట్యాంక్ జన శంఖారావం పార్టీ కి లేడీ ఫింగర్, గొండ్వాన దండకారణ్య పార్టీకి మ్యాన్ బ్లోయింగ్ తురా, నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి బకెట్ గుర్తులు భారత ఎన్నికల కమిషన్ నుండి ఆం.ప్ర రాష్ట్రానికి కామన్ సింబల్స్ కేటాయించడం జరిగింది అని తెలిపారు. స్టార్ క్యాంపెయినర్, వివిధ రాజకీయ పార్టీలు, ఎన్నికల అభ్యర్థి వారు వారి పర్యటనలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అనుసరించాలని సూచించారు. వారు అసభ్య పదజాలం వాదరాదని, కుల మత జాతి వర్గ విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు విధానాలు చేయరాదని, అవాస్తవాలని ప్రాపగండ చేయరాదని తెలిపారు. వ్యక్తిగత దూషణలు పాల్పడరాదని తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు నిష్పాక్షిక ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కలెక్టర్ గారి సూచనల మేరకు డిఆర్ఓ గారు వివరిస్తూ 2023 ఏప్రిల్ 15 నుండి 05 మార్చి2024 నాటికి 6,7 & 8 ఫార్మ్స్ 22977 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అందులో ఫారం 6 కు సంబంధించి 5921, ఫారం 6 ఏ - 11, ఫారం 7 - 12583, ఫారం 8 - 4462 పెండింగ్ లో ఉన్న వాటిని మూడు నాలుగు రోజుల్లో పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ ఓ పెంచల్ కిషోర్, ఈ ఆర్ ఓ లు కోదండ రామిరెడ్డి, చంద్రముని, నిషాంత రెడ్డి, కిరణ్ కుమార్ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## తిరుపతిని పారిశుద్ధ్యంలో మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యం

- ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్



**తిరుపతి** తిరుపతి రైల్వే స్టేషన్ టాక్సీ యూనియన్ డ్రైవర్లుతో బుధవారం నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ మన పిల్లల భవిష్యత్తు దృష్టిలో ఉంచుకుని ఉద్యోగాల కోసం బయటకు వెళ్లకుండా తిరుపతికి ఐటి కంపెనీలు తీసుకురావాలనేదే నా లక్ష్యమని, ఇందుకోసం ప్రణాళికలు కూడా సిద్ధం చేశామన్నారు. నాయకులు వస్తుంటారు, పోతుంటారు, కానీ పుట్టిన ఊరికి మంచి చేసినవారే చరిత్రలో నిలిచిపోతారని, నా ఆలోచనల కృషితో నిర్మించిన 20 మాస్టర్ ప్లాన్ రోడ్లు 100 ఏళ్ళు తిరుపతి నగరాన్ని ముందుకు తీసుకెళ్తాయని, ఈ రోడ్లతో పాటు 5 ఫ్రీ లెఫ్ట్ రోడ్లు, 7 స్లిప్వే రోడ్లు నిర్మించి ట్రాఫిక్ లేకుండా చేయగలిగామన్నారు. భవిష్యత్తులో మరో 14 మాస్టర్ ప్లాన్ రోడ్లు నిర్మించి నగరాన్ని మరింతగా అభివృద్ధి చేసి మెట్రో నగరాలతో తిరుపతి పోటీపడేలా చేస్తామన్నారు. అదే కాకుండా తిరుపతిని నేరరహిత నగరంగా మార్చాలని 4000 సిసి కెమెరాలతో నిఘా నీడలో ఉంచి చిన్న అవాంఛనీయ ఘటనలు జరగకుండా చేస్తామని, తిరుపతిని పారిశుద్ధ్యం విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా పనిచేస్తామని మాట ఇస్తున్నానని, రానున్న ఎన్నికలలో తనని తిరుపతి ఎమ్మెల్యేగా గెలిపించి ఆశీర్వదించాలని తిరుపతి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ రెడ్డి విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎస్.కె.బాబు, కార్పొరేటర్ కోటూరు ఆంజినేయులు, ఉదయ్ వంశీ, టౌన్ బ్యాంక్ మాజీ చైర్మెన్ తొండమనాటి వెంకటేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాలలో వేసవిలో నీటిఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు..



**నంద్యాల** వేసవికాలన్ని దృష్టిలో ఉంచుకొని నంద్యాల ప్రజలు త్రాగునీటి ఎద్దడి తలెత్తకుండా ఉండేందుకు మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, వైస్ చైర్మన్లు గంగిశెట్టి శ్రీధర్, పాంషావలి, కౌన్సిలర్లు, మున్సిపల్ ఇంజనీర్లతో కలిసి ముందస్తు చర్యలను చేపట్టారు. ఈ మేరకు బండిఆత్మకూరు మండలం సంతజూటూరు పికప్ ఆనకట్టను పరిశీలించి త్రాగునీటి అవసరాలకు సంబంధించిన నీటిని నంద్యాలకు తరలించేందుకు చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్లు, ఇంజనీర్ మాట్లాడుతూ...నంద్యాల ప్రజలకు వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా ఉండేందుకు ముందస్తు చర్యలను చేపట్టాలని ఎమ్మెల్యే శిల్పారవిరెడ్డి ఇచ్చిన ఆదేశాల మేరకు బండిఆత్మకూరు మండలం సంతజూటూరు ఆనకట్టను పరిశీలించడం జరిగిందన్నారు. ఇరిగేషన్ అధికారులు కేసీకి 900 క్యూసెక్కల నీటిని దిగువకు విడుదల చేయడం జరిగిందని, అందులో సంతజూటూరు ప్రాంతంలోకి కుందూకు నీరు రావడంతో ఆ నీటిని నంద్యాల ప్రజల త్రాగునీటి అవసరాలకు తరలించే ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. వెలుగోడు రిజర్వాయర్లో నంద్యాల ప్రజల త్రాగునీటి అవసరాలకు నీటి నిల్వలను చేపట్టడం జరిగిందని, ఈ నీటిని నంద్యాలకు తరలించేందుకు ఎమ్మెల్యే ముందస్తుగా సంబంధిత అధికారులతో చర్చించి ప్రభుత్వ అనుమతులు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న కాలంలో నంద్యాల ప్రజలకు నీటి సమస్య లేకుండా వచ్చే ఆగస్ట్ నెల వరకు నీటి సమస్య తలెత్తదని తెలిపారు. నంద్యాల ప్రజలు త్రాగునీటి సమస్య ఉండదని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరంలేదన్నారు.

# ఢిల్లీకి చంద్రబాబు.. లెక్క తేలనుందా

పవన్ కళ్యాణ్‌తో చంద్రబాబు, బుధవారం భేటీ అయ్యారు. సుమారు గంటన్నర సేపు వీరిద్దరి మధ్య భేటీ జరిగింది. ఈ చర్చలో బీజేపీతో పొత్తు విషయంతో పాటు సీట్ల కేటాయింపుపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు తెలిసింది. పొత్తు కుదిరితే ఎన్ని సీట్లు ఇవ్వాల్సి ఉంటుంది, ఇస్తే ఎక్కడెక్కడ బీజేపీకి స్థానాలు కేటాయించాలనే దానిపైనా ఇరువురు నేతలు చర్చించినట్లు సమాచారం. మరోవైపు ఏపీ బీజేపీ నేతలు ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరితో పాటు సోము వీర్రాజు కూడా ఇప్పటికే ఢిల్లీలో ఉన్నారు. ఈ నేపథ్యంలో చంద్రబాబు కూడా హస్తినకు వెళుండటంతో ఏపీ పాలిటిక్స్ మొత్తం ఢిల్లీకి షిఫ్ట్ అవుతున్నాయి. బీజేపీ పెద్దలు స్థానిక నాయకత్వంతో సంప్రదింపులు జరిపిన మీదటే చంద్రబాబుతో పొత్తు విషయమై చర్చించనున్నట్లు సమాచారం. మరోవైపు ఏపీ బీజేపీ నేతలు కూడా హైకమాండ్‌దే తుది నిర్ణయమని తేల్చేస్తున్నారు. కూటమిగా అయినా, లేదా ఒంటరిగా పోటీ చేయాల్సి వచ్చినా అన్ని విధాలా సిద్ధంగా ఉన్నామని చెప్తున్నారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల కోసం ఇప్పటికే టీడీపీ, జనసేన పార్టీలు 99 స్థానాలకు ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదల చేశాయి. టీడీపీ 94, జనసేన ఐదు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాయి. మరో 19 స్థానాలకు జనసేన రెండు మూడురోజుల్లోనే అభ్యర్థులను ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. 118 స్థానాలు పోగా మిగిలిన స్థానాలలో ఎన్ని బీజేపీకి కేటాయిస్తారనేది ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే పొత్తు కుదిరితే మాత్రం అసెంబ్లీ కంటే లోక్‌సభ స్థానాలనే ఎక్కువగా అడగాలని బీజేపీ పెద్దలు భావిస్తున్నట్లు సమాచారం.

# అవసరాన్ని మించిన సన్నిహితం

కోసమని అందరికీ తెలుసు. కానీ ఆయన అందుకు వేసిన ముసుగు మాత్రం అభివద్ధి పనులు. అయితే సీఎం రేవంత్ రెడ్డి మోదీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మోదీని పెద్దగా చెప్పుకున్నారు. ఆయనతో రాసుకుని పూసుకుని తిరిగారు. నవ్వుకున్నారు. రేవంత్ తీరు చూసి అందరూ ఆశ్చర్యపోతున్నారు. దేశంలో ప్రభుత్వాలు నిలబడాలంటే కంద్రం ముఖ్యంగా మోదీ, షా అనుగ్రహం ఉండాల్సిందే. తేడా వస్తే ఏం జరుగుతుందో మహారాష్ట్రలో చూశాం. హిమాచల్ ప్రదేశ్ లో చూస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల తరవాత రేవంత్ ప్రభుత్వం ఉంటుందో ఉండదో తెలియదంటూ బీజేపీ నాయకులు వ్యూహాత్మకంగానే విమర్శలు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో రేవంత్ రెడ్డి నేరుగా ప్రధాని మోదీకే మాటలతో కాకుండా చేతలతో సందేశం ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలు ఎలా వచ్చినా బీజేపీకి ఇప్పటికప్పుడు ప్రభుత్వాన్ని కూలగొట్టాల్సిన అవసరం ఏముంది మనమంటే గౌరవమే కదా అని అనిపించుకునేలా రేవంత్ రెడ్డి వ్యవహరించారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రధాని మోదీ కూడా రేవంత్ విషయంలో అంత వ్యతిరేకంగా ఉన్నట్లుగా కనిపించడం లేదు. ఆయన కాంగ్రెస్ సీఎం అయినప్పటికీ తనకు చక్కగా ప్రోటోకాల్ ఇచ్చి ఏ మాత్రం వివాదాస్పదం కాకుండా మాట్లాడిన రేవంత్ రెడ్డిపై మోదీకి అభిమానం పెరగకుండా ఉంటుందా అన్న సందేహం ఎవరికైనా వస్తుంది.

### కాంగ్రెస్ నాయకత్వంలో ఏర్పడే అనుమానాలను ఎలా నివృతి చేస్తారు.?

అయితే రేవంత్ రెడ్డి మోదీ విషయంలో కాస్త అతిగా వ్యవహరించి ఆయనతో శత్రుత్వం లేకుండా చూసుకోవచ్చు కానీ ఇలా చేయడం వల్ల కాంగ్రెస్ హైకమాండ్ లో రేవంత్ పై ఏర్పడే అనుమానాలను ఎలా నివృతి చేస్తారన్నది కీలకం. రేవంత్ రెడ్డి స్వతహాగా కాంగ్రెస్ లీడర్ కాదు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయనను కాంగ్రెస్ లోకి ఆహ్వానించినా వెళ్లలేదు. ముందుగా రేవంత్ కెరీర్ ఏబీవీపీ నుంచి ప్రారంభమైందని అందరూ చెబుతారు. అది నిజం కూడా. ఆయన లక్ష్యం కేసీఆర్ ను ఓడించి ముఖ్యమంత్రిని కావడం. రాజకీయ ఏకీకరణ పేరుతో కాంగ్రెస్ లో చేరారు. ఆ లక్ష్యాన్ని అందుకున్నారు. ఇప్పుడు ఆయన లక్ష్యం ప్రభుత్వాన్ని కాపాడుకోవడం. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఓ సారి ప్రధాని మోదీని ఢిల్లీలో కలిశారు. అప్పట్లో రేవంత్ రెడ్డి వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కూడా ఉన్నారు. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా చేశారని చెప్పలేం కానీ మోదీతో ఆయన రాపో పెంచుకోవడానికి చేసిన ప్రయత్నాలు మాత్రం..ఆయనపై కాంగ్రెస్ హైకమాండ్‌లో ఓ సందేహం లెవనెత్తే అవకాశాలు ఉన్నాయి. దీన్ని పెంచేందుకు బీఆర్ఎస్ తో పాటు కాంగ్రెస్ లోని ఆయన ప్రత్యర్థులు ప్రయత్నిస్తారు. అదే రాజకీయం.

### బీజేపీ వ్యూహాల వల్లే తెలంగాణలో కాంగ్రెస్‌కు మేలు

రేవంత్ రెడ్డి తెలంగాణ కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చారు. దానికి రేవంత్ కు బాగా సాయం చేసింది బీజేపీ అనే అనుకోవాలి. బీజేపీ వ్యూహం ఏమిటో తెలియదు కానీ కీలకమైన సమయంలో బండి సంజయ్ ను పదవి నుంచి తప్పించారు. కల్వకుంట్ల కవితను అరెస్టు చేయలేదు. దీంతో బీజేపీ వెనుకబడిపోయింది. చివరికి కాంగ్రెస్ గెలిచింది. అందుకే బండి సంజయ్ తరచూ తమ నోటి కాడ కూడు రేవంత్ రెడ్డి లాగేసుకున్నారని అంటున్నారు. ఆయన లాక్కున్నారన్నదాని కన్నా వారే ఇచ్చారనడం కరెక్ట్. ఆ అభిమానం రేవంత్ రెడ్డి చూపిస్తున్నారేమో కానీ రేవంత్ రాజకీయం మాత్రం భిన్నంగా ఉంది. కానీ ఆయన రాజకీయాల్ని తనదైన శైలిలో డీల్ చేయగలరని.. ఆయన రాజకీయ ప్రస్థానం చూస్తే అర్థమైపోతుంది.

# యూపీ నుంచే బరిలో అన్నాచెల్లెళ్లు

రాహుల్ గాంధీ ఓటమి చవిచూశారు. అయితే, వాయనాడ్ నుంచి మాత్రం గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. కానీ, మరోసారి రాహుల్ అమేథీలో తన అదృష్టాన్ని పరీక్షించుకోవాలని భావిస్తున్నట్టు పేర్కొన్నాయి. ప్రియాంక గాంధీ పోటీపై పెద్ద చర్చ జరుగుతోంది. గత ఎన్నికల్లో వారణాసి నుంచి ప్రధాని నరేంద్ర మోదీపై పోటీ చేస్తారా? అని మీడియా ప్రశ్నించగా ఎందుకు చేయకూడదు అని బదులిచ్చారు. ప్రస్తుతం కూడా ఆమె ఎన్నికల్లో పోటీపై మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం సాగుతోంది. గత సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ యూపీలో కేవలం రాయబరేలీలో విజయం సాధించింది. సోనియా గాంధీ పోటీలో ఉన్న ఆ స్థానం నుంచి ఇప్పుడు ప్రియాంకను దింపాలని కాంగ్రెస్ అధిష్ఠానం భావిస్తున్నట్టు సమాచారం. ప్రస్తుతం సోనియా గాంధీ రాజ్యసభకు నామినేట్ కావడంతో ఆమె స్థానంలో కుమార్తె ప్రియాంకకు టిక్కెట్ కేటాయించే ఆలోచనలో ఉన్నారు.

# తోక జాడిస్తే కత్తిరించేందుకు కత్తెర నా చేతిలోనే ఉంది

మహబూబ్ నగర్ (ప్రశ్న న్యూస్) ఇందిరమ్మ రాజ్యం అధికారంలోకి వస్తే ఆరు నెలలు కూడా ఉండనీయరా? 40 శాతం ఓట్లతో గెలిచిన ప్రభుత్వాన్ని పడగొడతారా? పాలమూరు బిడ్డ రాష్ట్రాన్ని పాలించకూడదా? అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. మహబూబ్ నగర్‌లో పాలమూరు ప్రజాదీవెన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ ప్రభుత్వాన్ని కూలదోసే దమ్ము ఎవరికీ లేదన్నారు.

పదేళ్లు పాలించిన వారు రెండు నెలలకో ప్రభుత్వాన్ని కూలగొడతామని అంటున్నారని మండిపడ్డారు. ఎవరైనా తోక జాడిస్తే కత్తిరించే కత్తెర తన చేతిలోనే ఉందన్నారు. పార్టీ ఫిరాయింపులు, పార్టీలను చీల్చడమే బీఆర్ఎస్ విధానమా.? అని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణ వైఖరి మంచిది కాదన్నారు. మన వద్దకు అతిథి వస్తే గౌరవించాల్సిన బాధ్యత ఉంటుందని వ్యాఖ్యానించారు. ప్రధానిని సహకరించమని కోరడంలో తప్పేముందని నిలదీశారు. భవిష్యత్తులో ప్రధాని కనుక సహకరించకపోతే చాకిరేవు పెడతానని హెచ్చరించారు. మోడీతో అయినా కేడీతో అయినా కొట్లాడుతానన్నారు. మనం ఇచ్చే మర్యాద మన రాష్ట్రానికి మేలు జరగాలని మాత్రమే అన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో తెలంగాణను లూటీ చేసిందని ఆరోపించారు. కుర్చీ వేసుకొని ప్రాజెక్టులు పూర్తి చేస్తానన్న కేసీఆర్ అలా చేయలేదు కానీ మందేసి ఫామ్ హౌస్‌లో పడుకున్నారని ఆరోపించారు. తనపై అసూయతో విషం కక్కుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌కు ఒంట్లో బాగా లేక అసెంబ్లీకి రాలేదని చెబుతున్నారని మరి నల్గొండ సభకు ఎలా వెళ్లారు? అని ప్రశ్నించారు. మూడు నెలల పాలనలోనే 30వేల ఉద్యోగాలు ఇచ్చామన్నారు. లోక్ సభ ఎన్నికల్లో 14 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ జిల్లా నుంచి రెండు సీట్లలో కాంగ్రెసే గెలవాలన్నారు. తమ 90 రోజుల పాలనకు లోక్ సభ ఎన్నికల ఫలితాలు రెఫరెండమన్నారు. మా ప్రభుత్వం మీదకు ఎవరైనా వస్తే తొక్కుకుంటూ వెళ్లి బొంద పెడతామని హెచ్చరించారు. 2024 నుంచి 2034 వరకు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పాలన పట్ల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారన్నారు. బీఆర్ఎస్ అంటే బిల్లా రంగా సమితి అని ఎద్దేవా చేశారు. గద్వాలకు నీళ్లు తెస్తానన్న కేసీఆర్ ఎందుకు తీసుకు రాలేదో చెప్పాలన్నారు. పాలమూరుకు ఒక్క పరిశ్రమ అయినా తెచ్చారా? అని ప్రశ్నించారు. ఈ నెల 11న ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభిస్తామని చెప్పారు.బీఆర్ఎస్‌తో కలిసి వెళతామని చెప్పిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీరును రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. తన పూర్వీకులు రాజకీయ నాయకులు, సీఎంలు కాలేదని కేటీఆర్‌ను ఉద్దేశించి ఎద్దేవా చేశారు. తండ్రి పేరు చెప్పుకొని రాజకీయాలు చేయడం లేదన్నారు. ఇక్కడ కేసీఆర్, అక్కడ మోదీ పదేళ్లు అధికారంలో ఉన్నారని ఇక కాంగ్రెస్ కూడా పదేళు అధికారంలో ఉండి తీరాలన్నారు.

# వెలిగొండ పూర్తి చేయడం దేవుడు రాసిన స్క్రిప్ట్

చేసిన ప్రాజెక్టును ఆయన కొడుకుగా తాను ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అంటూ వ్యాఖ్యానించారు. "ఎన్నో దశాబ్దాలుగా కలలుగన్న మన స్వప్నాన్ని మన కళ్ల ఎదుటే ఈరోజు పూర్తైంది. ఆ టన్నెల్‌లో ప్రయాణం చేస్తున్నప్పుడు చాలా సంతోషంగా అనిపించింది. దేవుడు ఇంతటి అదృష్టాన్ని నాకు ఇచ్చినందుకు దేవుడికి సదా రుణపడి ఉంటాను. ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని ఫ్లోరైడ్ బాధిత, కరువు పీడిత మెట్ట ప్రాంత ప్రజలను, వారి దాహార్తిని తీర్చడమే కాకుండా సాగునీరు కూడా అందించే గొప్ప కార్యక్రమం ఈ ప్రాజెక్టు. ఈ ప్రాజెక్టును అప్పట్లో నాన్నగారు, దివంగత నేత రాజశేఖరరెడ్డి గారు శంకుస్థాపన చేసి మొదలు పెడితే ఈరోజు ఆయన కొడుకుగా రెండు టన్నెళ్లను జాతికి అంకితం చేయడం నిజంగా ఇది దేవుడు రాసిన స్క్రిప్ట్ అనడానికి ఇంతకన్నా నిదర్శనం ఏముంది" అని జగన్ అభిప్రాయపడ్డారు.వెలిగొండ ప్రాజెక్టును 2004లో జలయజ్ఞంలో భాగంగా వైఎస్ఆర్ శంకుస్థాపన చేశారు.2005 అక్టోబరులో శిలాఫలకం వేసి పనులు ప్రారంభించారు. సహజ సిద్ధంగా ఏర్పడిన కొండల నడుమ ఉన్న సుంకేసుల, గొట్టిపడియ, కాకర్ల వద్ద మూడు వాటర్ స్టోరేజ్ పాయింట్ల వద్ద కాంక్రీట్ డ్యాముల నిర్మాణం చేశారు. శ్రీశైలంలోని కృష్ణా జలాలను తరలించేందుకు నల్లమల భూగర్భంలో దోర్నాల మండలం కొత్తూరు నుంచి కొల్లంవాగు వరకు 18 కి.మీ మేర రెండు సొరంగాలను తవ్వాలని నిర్ణయించారు. అందులో మొదటి సొరంగం నిర్మాణాన్ని 2021 జనవరి 13న పూర్తిచేస్తే, రెండో సొరంగం పనులు ఇటీవలే పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రకాశం జిల్లాలోని 23 మండలాలు, నెల్లూరు జిల్లాలోని 5 మండలాలు, కడప జిల్లాలోని 2 మండలాలు కలిపి 30 మండలాల్లోని 15.25 లక్షల మందికి తాగునీరు, 4.47 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. మరోవైపు వచ్చే ఖరీఫ్‌లో శ్రీశైలం నుంచి నల్లమల సాగర్‌కు నీళ్లు తీసుకొచ్చి, నల్లమల సాగర్‌ను నింపనున్నారు. శ్రీశైలంలో 840 అడుగులు దాటిన వెంటనే రోజుకో టీఎంసీ నీటిని ఈ రెండు సొరంగాల ద్వారా నల్లమల సాగర్‌కు తరలించనున్నారు. ఇక దాదాపు 3 వేల క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న మొదటి టన్నెల్, 8,500 క్యూసెక్కుల కెపాసిటీతో రెండో టన్నెల్ పూర్తయిందన్న సీఎం జగన్ ఈ జూలై– ఆగస్టులో నీళ్లు నింపే సమయానికి మరో 1200 కోట్లు ఖర్చు చేసి ఎల్ఏ, ఆర్అండ్ఆర్ పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. వచ్చే ఎన్నికల్లో గెలిచి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రమాణ స్వీకారం చేసిన మూడు నెలల్లోనే ఈ పని పూర్తిచేసి నీళ్లు నింపుతామని ప్రకటించారు.

# రైతు నష్టపోకూడదనేదే ప్రభుత్వ లక్ష్యం

విడుదల చేశారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా విపత్తుల వల్ల పంట నష్టపోయిన రైతులకు క్రమం తప్పకుండా పరిహారం అందిస్తున్నామని అన్నదాతలకు బాసటగా నిలిచేందుకు గ్రామస్థాయిలో ఆర్బీకేలు, సచివాలయాలు ఏర్పాటు చేశామని వివరించారు.

### రైతు పక్షపాత ప్రభుత్వం

వైసీపీ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని సీఎం జగన్ ఈ సందర్భంగా అన్నారు. 'సాగు చేసిన ప్రతి ఎకరా కూడా ఇ – క్రాప్ కింద నమోదు చేస్తున్నాం. ఎవరు ఏ పంట వేశారు.? ఎంత సాగు చేశారు.? అనే పూర్తి డేటా అందుబాటులోకి వస్తుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల రైతులు ఎవరైనా నష్టపోతే వారి జాబితాను సచివాలయాల్లోనే ప్రదర్శిస్తున్నాం. ఇలాంటి గొప్ప వ్యవస్థను గ్రామ స్థాయిలో అందుబాటులోకి తెచ్చాం. అవినీతి, వివక్షకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా ప్రతి రైతుకూ అందాల్సిన సహాయాన్ని సకాలంలో అందిస్తున్నాం. తుపాను కారణంగా రంగు మారిన 3.25 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశాం. వర్షాభావం, తుపాను వల్ల నష్టపోయిన రైతులకు సుమారుగా రూ.1300 కోట్లు ఇన్ పుట్ సబ్సిడీ కింద ఇస్తున్నాం. తొలిసారిగా 58 నెలల కాలంలో ఉచిత బీమా కింద రూ.7,802 కోట్లు రైతులకు చెల్లించాం. నాలుగేళ్లలో ఒక్క మండలాన్ని కూడా కరువు మండలంగా ప్రకటించాల్సిన అవసరం రాలేదు. అలాంటి పరిస్థితుల్లోనూ 54 లక్షల మందికి పైగా రైతులకు బీమా అందించాం. ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల కరువు మండలాలను ప్రకటించాం. వారికి ఇన్ పుట్ సబ్సిడీ కూడా ఇస్తున్నాం.' అని వివరించారు. అన్నదాతలు ఎక్కడా నష్టపోకూడదనే ఉద్దేశంతోనే వారు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేందుకు సబ్సిడీపై విత్తనాలు అందుబాటులోకి తెచ్చినట్లు సీఎం జగన్ తెలిపారు. ఉలవలు, కంది, రాగి, మొక్కజొన్న, పొద్దు తిరుగుడు, జొన్న వంటి పంటలకు సంబంధించి విత్తనాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. తుపాను వల్ల డిసెంబర్ 4న రైతులు పంట నష్టపోతే డిసెంబర్ 8కల్లా వారికి సబ్సిడీపై విత్తనాలను ఆర్బీకేల ద్వారా పంపిణీ చేశామని వివరించారు.

# రైతులకు వ్యవ'సాయం'

చేదోడు వాదోడుగా డిజిటల్ ఫ్లాట్ ఫారం ఉపయోగపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులతో క్షేత్రస్థాయిలో సమస్యలపై రైతులతో చర్చలు జరపొచ్చని తెలిపారు. గ్రామాల నుంచే రైతులు ఆన్‌లైన్‌లో తమ పంటలకు సంబంధించిన సలహాలు, సూచనలు అందుకోవచ్చని సూచించారు. తమ అనుభవాలను ఇతర రైతులతో పంచుకోవచ్చన్నారు. ప్రతి మంగళవారం, శుక్రవారం విస్తరణాధికారులు అన్నదాతలతో "రైతు నేస్తం" కార్యక్రమాన్ని నిర్వహిస్తారని వెల్లడించారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ స్టేట్ అగ్రికల్చర్ యూనివర్సిటీ సహకారంతో రాష్ట్ర వ్యవసాయశాఖ రైతులకు భరోసానిచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్టు పేర్కొన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కూడా పాల్గొన్నారు. చేపట్టిందన్నారు.

# రైతులకు వ్యవ'సాయం'

వరంగల్ (ప్రశ్న న్యూస్) గిరిజన కుంభమేళా మేడారం మహా జాతర హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయింది. ఈ ఏడాది సమ్మక్క సారక్క జాతరకు వచ్చిన భక్తులు తమ కానుకులను సమర్పించుకున్నారు. వాటిని లెక్కించగా రూ. 13 కోట్ల 25 లక్షల 22 వేల 511 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత జాతర కంటే తాజాగా ముగిసిన మేడారం జాతరకు రికార్డు ఆదాయం వచ్చింది. 2022 జాతర ఆదాయం కంటే ఈ సారి 1 కోటి 79 లక్షల 87 వేల 985 రూపాయల ఆదాయం ఎక్కువగా వచ్చింది. హనుమకొండ కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో 8 రోజుల పాటు మేడారం జాతరకు సంబంధించిన హుండీల లెక్కింపు జరిగింది.

### 4 రోజులపాటు ఘనంగా మేడారం జాతర

ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు మేడారం సమ్మక్క సారలమ్మల జాతర జరిగింది. జాతరకు కోటి 40 లక్షల మంది భక్తులు తరలవచ్చి అమ్మలను దర్శించుకున్నారు.

జాతరకు రాలేని వారు ఇంటి నుంచే మొక్కులను సమర్పించుకున్నారు. మేడారం జాతరలో భక్తులు కానుకలు సమర్పించుకోవడం కోసం 540 హుండీ లు ఏర్పాటు చేయగా 13 కోట్ల 25 లక్షల 22 వేల 511 రూపాయల ఆదాయం సమకూరింది. హన్మకొండ టీటీడీ కల్యాణ మండపంలో ఫిబ్రవరి 29 నుండి మార్చి 6వ తేదీ వరకు 8 రోజుల పాటు లెక్కింపు జరిగింది. 350 మంది కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నారు. 150 మంది దేవాదాయశాఖ సిబ్బంది. 200 మంది స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు లెక్కించారు. నోట్లు, కాయిన్స్, బియ్యంను వేరు చేయడం కోసం ప్రత్యేకంగా రెండు యంత్రాలను ఉపయోగించారు.

### ఎనిమిది రోజులు లెక్కింపు

దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల పర్యవేక్షణలో ఎనిమిది రోజులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కౌంటింగ్ కొనసాగింది.

నోట్లు, కాయిన్స్ కలుపుకొని13 కోట్ల25 లక్షల 22 వేల 511 రూపాయల ఆదాయం వచ్చింది. ఇవి కాక 779 గ్రాముల 800 మిల్లిల బంగారం, 55 కిలోల 150 గ్రాముల వెండి, ఆరు దేశాలకు చెందిన 308 కరెన్సీ నోట్లు వచ్చాయి. వచ్చిన ఆదాయం, బంగారం, వెండి ని బ్యాంకులో జమ చేశామని వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్ రావు చెప్పారు.

### గిరిజన పూజారులకు 33 శాతం వాటా

మేడారం హుండీల ద్వారా వచ్చిన ఆదాయంలో 33 శాతం గిరిజన పూజారులకు వాటా ఇవ్వాల్సి ఉంటుందని దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్ రావు తెలిపారు. 15 రోజుల తరువాత నగదుతో పాటు వెండి, బంగారం లెక్కించి పంచడం జరుగుతుందని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు.

అయితే ఈ సారి హుండీల్లో ప్రభుత్వం రద్దు చేసిన 5 వందల, 2 వేల నోట్ల తో పాటు ఫేక్ కరెన్సీని సైతం గుర్తించారు. రద్దయిన నోట్లు, గాంధీకి బదులుగా అంబేద్కర్ ఫొటోలతో ఉన్న ఫేక్ కరెన్సీని కొందరు భక్తులు హుండీల్లో కానుకలుగా వేశారు.

# తెలంగాణ సోయి లేనోడు సీఎం కావడం మన ఖర్మ

నిన్న మొన్నటి వరకూ గుజరాత్ మోడల్ పై నిప్పులు చెరిగిన రేవంత్, ఇవాళ ప్రధాని పక్కన సీటు ఇవ్వగానే ఆయన గురించి గొప్పలు మాట్లాడుతున్నారు. ఇదేం నీతి.?' అంటూ దుయ్యబట్టారు.

### తాకట్టు పెడతారా.?

తెలంగాణ మోడల్ అంటే అనేక రాష్ట్రాలు మెచ్చిన 'సమున్నత సంక్షేమ నమూనా, సమగ్ర అభివృద్ధికి చిరునామా' అని కేటీఆర్ పేర్కొన్నారు. 'అనేక రాష్ట్రాలు మెచ్చిన మోడల్. యావత్ దేశానికే నచ్చిన మోడల్. బుడి బుడి అడుగుల వయసులో బుల్లెట్ వేగంతో దూసుకెళ్లిన సమగ్ర, సమ్మిళిత, సమీకృత మోడల్. అలాంటి దేశం మెచ్చిన ఈ తెలంగాణ నమూనాను నమో ముందు కించ పరుస్తావా.? నమ్మి ఓటేసిన తెలంగాణపై ఎందుకీ నయవంచన. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆత్మ గౌరవాన్ని మోదీ కాళ్ల దగ్గర తాకట్టు పెడతారా.? తెలంగాణ దేనినైనా సహిస్తుంది. కానీ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీస్తే మాత్రం ఊరుకోదు.' కేటీఆర్ పేర్కొన్నారు. 'నాడేమో తెలంగాణ ఉద్యమకారులపై రైఫిల్ ఎత్తావ్. నేడేమో తెలంగాణ ప్రజల ఆత్మగౌరవంపై దెబ్బ కొట్టావ్. నిన్ను చరిత్ర క్షమించదు.' అంటూ సీఎం రేవంత్ పై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అటు, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు సైతం సీఎం రేవంత్ పై తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ 100 రోజుల పాలనలో ఏం సాధించారని మండిపడ్డారు. తమ ఎంపీలను బీజేపీ లాగేసుకుంటోందని ఆరోపించారు. సీఎం రేవంత్ ప్రజలనే కాదని కాంగ్రెస్ పార్టీని మోసం చేస్తున్నారని మండిపడ్డారు. 'మీ 100 రోజుల పాలనలో ఏముంది.? వైట్ పేపర్, బ్లాక్ పేపర్ అంటూ ప్రధాని నరేంద్ర మోదీకి లవ్ లెటర్ రాశారు. మోదీ మరోసారి ప్రధాని అవుతారన్నట్లు సీఎం రేవంత్ మాట్లాడారు. తద్వారా కాంగ్రెస్ గెలవదని చెప్పకనే చెప్పారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ గుజరాత్ మోడల్ నిరంకుశమని అన్నారు. కానీ, రేవంత్ మాత్రం గుజరాత్ మోడల్ కావాలంటున్నారు. వరికి బోనస్ ఇవ్వకుండా ఎన్నికల్లో ఓట్లు ఎలా అడుగుతారు.? రైతులకు ఇచ్చిన 4 హామీల విషయంలో రేవంత్ మాట తప్పారు. 6 గ్యారంటీలు అమలు చేస్తేనే ఓటు అడిగే హక్కు ఉంటుంది.' అంటూ విమర్శించారు.

# నంద్యాలలో ఘోర ప్రమాదం

**నంద్యాల** జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం నల్లగుంట్ల వద్ద ఆగి ఉన్న లారీని ఒక కారు ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా ఒకే కుటుంబానికి చెందిన వారు కావడం గమనార్హం. వీరంతా తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తుండగా ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నంద్యాల జిల్లాలోని ఆళ్లగడ్డ మండలం నల్లగుంట్ల దగ్గర హైవేపై ఆగి ఉన్న లారీని వీరు ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టింది. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందారు. కారులో ప్రయాణిస్తున్న వారంతా తిరుపతి శ్రీవారి దర్శనానికి వెళ్లి వస్తున్నారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారిగా పోలీసులు గుర్తించారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. ప్రమాదం విషయం తెలుసుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి నిద్రమత్తు కారణమై ఉంటుందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారిస్తున్నారు. మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వారంతా మృతి చెందారు. సికింద్రాబాద్లోని వెస్ట్ వెంకటాపురం ప్రాంతానికి చెందిన మంత్రి రవీందర్ తన కుటుంబంతో కలిసి కారులో తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అనంతరం తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో రవీందర్ తోపాటు అతడి భార్య లక్ష్మీ, కుమారుడు బాల కిరణ్, కోడలు కావ్య, మరో కుమారుడు ఉదయ్ కిరణ్ ఉన్నారు. వీరిలోనే ఒకరు కార్ డ్రైవ్ చేస్తున్నట్లు పోలీసులు చెబుతున్నారు. తెల్లవారుజాము కావడంతో నిద్ర మత్తులోకి జారుకోవడం వల్లే ప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు భావిస్తున్నారు. గత నెల 29న బాలకిరణకు కావ్య తో గుంటూరు జిల్లా తెనాలిలో వివాహం జరిపించారు. ఈ నెల మూడో తేదీన శామీర్పేటలో ఘనంగా రిసెప్షన్ కూడా పూర్తి చేశారు. నాలుగో తేదీన నూతన దంపతులతో కలిసి వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం తిరుమలకు వెళ్లారు. తిరిగి ప్రయాణం అవుతున్న క్రమంలోనే ఈ ప్రమాదం సంభవించింది. కారులో ప్రయాణిస్తున్న వారంతా ప్రమాదంలో మృతి చెందడంతో వీరు వివరాలను తెలుసుకోవడానికి పోలీసులకు కొంత సమయం పట్టింది. వారి వద్ద ఉన్న ఆధార్ కార్డులు, ఐడి కార్డు వివరాలను బట్టి వీరిని పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న బంధువులు శోకసంద్రంలో మునిగిపోయారు. నిండు నూరేళ్లు కలిసి మెలగాల్సిన నూతన జంట.. పెళ్లి జరిగిన పది రోజులు కూడా కలిసి జీవించలేకపోయారంటూ కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నడుస్తున్నకారులో మంటలు

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని సైఫాబాద్ రోడ్డు వద్ద బుధవారం మధ్యాహ్నంనడుస్తున్న కారులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ కారు దిగి ప్రాణాలు కాపాడుకున్నాడు. అదృష్టవశాత్తు ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ షాకింగ్ సంఘటన సైఫాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం చోటు చేసుకుంది.కారు లక్డీకాపూల్ నుంచి ఖైరతాబాద్ వైపు వెళ్తుండగా అందులో మంటలు చెలరేగాయి. గమనించిన డ్రైవర్ కారును రోడ్డు పక్కన ఆపుజేశాడు. దీంతో అందులో ఉన్న వారంతా వెంటనే దిగిపోయారు. ఆ తర్వాత నిమిషాల వ్యవధిలోనే కారులో మంటలు చెలరేగాయి. దట్టమైన పొగలతో పాటు అగ్నికీలలు ఎగసిపడ్డాయి. దీంతో లక్డీకపూర్ పరిసరప్రాంతాల్లో భయానక వాతావరణం నెలకొంది. సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ పంపును మూసి వేశారు. వెంటనే స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమిచ్చారు.దీంతో సమీపంలోని పెట్రోల్ బంక్ నుంచి అగ్నిమాపక యంత్రాలను తీసుకొచ్చి పోలీసులు మంటలను అదుపు చేశారు. అనంతరం కాసేపటికే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను పూర్తిగా ఆర్పివేశారు. పాత కారు కావడంతో కారులో షార్ట్ సర్క్యూట్ అయ్యి, మంటలు చెలరేగి ఉంటాయని పోలీసులు అనుమానిస్తున్నారు. తృటిలో పెను ప్రమాదం తప్పడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఇవాళ్టి నుంచి ఐదో టెస్ట్

**ధర్మశాల :** ఇండియాతో ఆఖరి టెస్టుకు ఇంగ్లండ్ తమ జట్టును ప్రకటించింది. 5 టెస్టుల సిరీస్‌లో చివరి మ్యాచ్ అయిన ధర్మశాల టెస్టు మార్చి 7న అంటే గురువారం నుంచి ప్రారంభం కానుంది. సిరీస్‌లో చివరి టెస్టు కోసం ఇంగ్లండ్ తన ప్లేయింగ్ ఎలెవన్‌లో మార్పు చేసింది. మార్క్ వుడ్ తిరిగి రావడంతో బౌలింగ్ ఆర్డర్‌లో మార్పులు చేసింది. రాంచీ వేదికగా జరిగిన నాలుగో టెస్టులో ఇంగ్లండ్ తరపున ఓలీ రాబిన్సన్ మంచి ప్రదర్శన చేశాడు.

రాబిన్సన్ 9వ నంబర్‌లో బ్యాటింగ్‌తో 58 పరుగుల విలువైన ఇన్నింగ్స్ ఆడాడు. మొదటి ఇన్నింగ్స్‌లో పోప్‌తో కలిసి కీలక భాగస్వామ్యాన్ని నమోదు చేశాడు. లేకుంటే ఇంగ్లండ్ మరింత పెద్ద ఓటమిని చవిచూసే అవకాశం ఉంది. ఇప్పుడు ఆశ్చర్యకరంగా ఇంగ్లండ్ టీమ్ మేనేజ్‌మెంట్ ధర్మశాల టెస్టు నుంచి ఓలీ రాబిన్సన్ ను తప్పించింది. ధర్మశాల టెస్టు కోసం ఇంగ్లండ్ జట్టులో జరిగిన ఒక మార్పు ఏమిటంటే ఆలీ రాబిన్సన్ పక్కన పెట్టడం, అతని స్థానంలో మార్క్ వుడ్ తిరిగి జట్టులోకి రావడం. మార్క్ వుడ్ ఇప్పటివరకు 2 టెస్టులు ఆడాడు. మొత్తం 4 వికెట్లు పడగొట్టాడు. అయితే రాంచీ టెస్టులో రాబిన్సన్ బౌలింగ్ పరంగా పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. దీంతో మళ్లీ మార్క్ వుడ్ పైనే నమ్మకముంచింది ఇంగ్లండ్ టీమ్ మేనేజ్‌మెంట్.ధర్మశాలలో ఇంగ్లండ్ తొలిసారి టెస్టు మ్యాచ్ ఆడనుంది.

అదే సమయంలో భారత్ ఇక్కడ రెండో టెస్టు మ్యాచ్ ఆడనుంది. అంతకుముందు 2017లో, అతను ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్ లో భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఇక ప్రస్తుత సిరీస్ విషయానికి వస్తే.. హైదరాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్టులో మాత్రమే ఇంగ్లండ్ విజయం సాధించగలిగింది. ఆ తర్వాత వైజాగ్, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో భారత్ జయకేతనం ఎగరవేసింది. మరోవైపు కనీసం ధర్మశాలలోనైనా గెలిచి పరువు నిలబెట్టుకోవాలనుకుంటోంది ఇంగ్లండ్ టీమ్. ధర్మశాల టెస్టు కోసం ఇంగ్లాండ్ ప్లేయింగ్ ఎలెవన్‌బెన్ స్టోక్స్ (కెప్టెన్), జాక్ క్రౌలీ, బెన్ డకెట్, జో రూట్, జానీ బెయిర్‌స్టో, బెన్ ఫోక్స్, టామ్ హార్ట్లీ, మార్క్ వుడ్, జేమ్స్ ఆండర్సన్, షోయబ్ బషీర్.

# ధూంధాం ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల



చేతన్ కృష్ణ, హెబ్బా పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయి కుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలక పాత్రలలో నటిస్తోన్న ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్ పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రానికి దర్శకుడు సాయి కిశోర్ మచ్చ. గోపీ మోహన్ స్టోరీ, స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమాను.. ఈ సమ్మర్‌కు రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్‌ను మూవీ టీమ్ చిత్ర ఆన్ లొకేషన్‌లో రిలీజ్ చేశారు. ఈ 'ధూం ధాం' ఫస్ట్ లుక్ పోస్టర్‌ను గమనిస్తే.. పెళ్లి బారాత్‌లో హీరోహీరోయిన్లు హ్యాపీగా డ్యాన్స్ చేస్తున్న స్టిల్‌ను ఫస్ట్ లుక్ పోస్టర్‌గా మేకర్స్ విడుదల చేశారు. కలర్ ఫుల్‌గా ఉన్న ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. ఓ మంచి లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా.. అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు గా మేకర్స్ తెలిపారు. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను తెలియజేస్తామని ఈ సందర్భంగా మేకర్స్ తెలియజేశారు.

# దేవర నుంచి జాన్వీ పోస్టర్ విడుదల





యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం నటిస్తోన్న భారీ ప్రాజెక్ట్ 'దేవర'. ఈ సినిమాతో ఎన్టీఆర్ మరోసారి మాస్ అవతార్‌లో తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీ ఖాన్ కీలక పాత్రలో అలరించబోతున్నారు. డైరెక్టర్ కొరటాల శివ తెరకెక్కించబోతున్న ఈ చిత్రం రెండు భాగాలుగా రూపొందుతోంది. అందులో తొలి భాగం 'దేవర పార్ట్ 1' ప్రపంచ వ్యాప్తంగా అక్టోబర్ 10న విడుదల కాబోతున్నట్లుగా ఇటీవలే మేకర్స్ ప్రకటించారు. బుధవారం జాన్వీ కపూర్ బర్త్‌డే స్పెషల్‌గా ఈ సినిమా నుండి ఆమె న్యూ పోస్టర్‌ని మేకర్స్ విడుదల చేశారు.'దేవర' సినిమాలో జాన్వీ కపూర్ పేరు 'తంగం'. ఆమె పేరుతో పాటు నిండైన చీరు కట్టులో ఉన్న ఆమె లుక్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. బ్యూటీఫుల్ బ్యూటీ అంటూ అందరూ ఆమెకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. దసరా స్పెషల్‌గా 'దేవర పార్ట్ 1' చిత్రం అక్టోబర్ 10న తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా రిలీజ్ కానుంది. ప్రస్తుతం ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. వాస్తవానికి ఈ సినిమాను ఏప్రిల్‌లోనే విడుదల చేయాలని ముందుగా మేకర్స్ డేట్ అనౌన్స్ చేశారు. కానీ పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల ఆలస్యం కారణంగా అక్టోబర్‌కి వాయిదా వేశారు. కాగా.. ఈ సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రమోషనల్ కంటెంట్.. సినిమాపై ఓ రేంజ్‌లో అంచనాలను పెంచేసింది. 'దేవర' గ్లింప్స్ ఏ రేంజ్‌లో ట్రెండ్ అయిందో.. సోషల్ మీడియాలో ఎలాంటి రికార్డులను క్రియేట్ చేసిందో తెలిసిన విషయమే. అలాగే రీసెంట్‌గా రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తూ విడుదల చేసిన పోస్టర్ కూడా వైరలైంది. ఇప్పుడు జాన్వీ పోస్టర్‌తో మరోసారి 'దేవర' టాప్‌లో ట్రెండ్ అవుతోంది. ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, టామ్ ÷న్ చాకో, నరైన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రాన్ని నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్స్‌పై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అనిరుద్ సంగీత సారథ్యం వహిస్తుండగా శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ం త ఎ ే ల ం సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్ వర్క్ చేస్తున్నారు.

## శర్వానంద్ కొత్త మూవీ లాంఛ్



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ముందుగా ప్రకటించినట్టుగానే నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది. లాంఛింగ్ స్టిల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వాకు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ 35 చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి మనమే టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో శర్వానంద్ పక్కనే చిన్న బాబు కనిపిస్తున్నారు. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. కథానుగుణంగా లండన్, హైదరాబాద్‌లో సినిమాను షూట్ చేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.

# ఆ ఒక్కటీ అడక్కు..



అల్లరి నరేష్ నటిస్తోన్న అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు' మల్లి అంకం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రాజీవ్ చిలక నిర్మిస్తున్నారు. భరత్ లక్ష్మీపతి సహ నిర్మాత. మార్చి 22న విడుదలకు సిద్ధమవుతోన్న ఈ చిత్ర మ్యూజిక్ ప్రమోషన్స్‌ని మేకర్స్ ప్రారంభించారు. లీడ్ పెయిర్- అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లాపై చిత్రీకరించిన ఫస్ట్ సింగిల్ 'ఓహ్ మేడమ్' ను మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ఎస్ థమన్ లాంచ్ చేశారు.

మనసుని హత్తుకునే మెలోడీ నంబర్స్ స్కోర్ చేయడంలో స్పెషలిస్ట్ అయిన గోపీ సుందర్ ఈ ఎనర్జిటిక్ మెలోడీకి స్వరాలు సమకూర్చగా.. లిరిసిస్ట్ భాస్కరభట్ల కథానాయకుడిలోని భావాలను అద్భుతంగా వ్యక్తం చేశారు. అనురాగ్ కులకర్ణి తన ప్లజెంట్ వోకల్స్‌తో మ్యాజిక్ చేశాడు. మొత్తంగా, ఈ పాట ఇన్స్టంట్‌గా కనెక్ట్ అవుతుంది. అల్లరి నరేష్, ఫరియా అబ్దుల్లా (ఈజీసతిజీ ంశిటబ్ధీ÷÷జీర)ల జోడి తెరపై ఫ్రెష్‌గా కనిపించింది. అల్లరి నరేష్ ఆమెతో ఫ్లర్ట్ చేస్తుండగా, ఆమె అతని కంపెనీని ఆనందిస్తుంది.

ప్రస్తుతం ఈ పాట టాప్‌లో ట్రెండ్ అవుతోంది. వెన్నెల కిషోర్, జామీ లీవర్, వైవా హర్ష, అరియానా గ్లోరీ వంటివారు ఇతర పాత్రలలో నటిస్తున్న ఈ చిత్రానికి అబ్బూరి రవి రైటర్, సూర్య డీవోపీగా పని చేస్తున్నారు.

ఈ చిత్రానికి చోటా కె ప్రసాద్ ఎడిటర్ కాగా, జె కె మూర్తి ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. మేకర్స్ ముందుగా అనౌన్స్ చేసినట్లుగా, ఈ చిత్రాన్ని 22 మార్చి న ప్రేక్షకుల ముందుకు గ్రాండ్‌గా తీసుకువచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

# కేరళ స్టోరీ హౌజ్ నుంచి బస్తర్ మూవీ




గతేడాది 'ది కేరళ స్టోరీ' చిత్రంతో సంచలన విజయం అందుకుంది ముంబై ముద్దుగుమ్మ ఆదా శర్మ. ఇక ఈ సినిమా ప్రశంసలతో పాటు విమర్శలు కూడా అందుకుంది. అయితే ఈ సినిమా అనంతరం ఆదాశర్మ మళ్లీ కేరళ స్టోరీ చిత్ర యూనిట్‌తో చేతులు కలిపిన విషయం తెలిసిందే. ఆదాశర్మ తాజాగా నటిస్తున్న చిత్రం 'బస్తర్: ది నక్సల్ స్టోరీ'. ఈ సినిమాకు కేరళ స్టోరీ దర్శకుడు సుదీప్తో సేన్ దర్శకత్వం వహిస్తుండగా.. విపుల్ అమృత్‌లాల్ షా, ఆషిన్ ఎ షా నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం మార్చి 15న విడుదల కానుంది. ఇక విడుదల తేదీ దగ్గరపడటంతో ఇప్పటికే మూవీ నుంచి టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ ట్రైలర్ విడుదల చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ ప్రాంతంలో జరిగిన మావోయిస్టుల అమానుషాల నేపథ్యంలో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతుంది. ఇక ఈ సినిమాలో మావోయిస్టులను పట్టుకునే ఐపీఎస్ అధికారి నీరజా మాధవన్ పాత్రలో ఆదా శర్మ కనిపించనుంది. ఐసిస్, బోకోహరామ్‌ల తర్వాత ప్రపంచంలోనే అత్యంత క్రూరమైన తీవ్రవాదులు మావోయిస్టులే', పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధాల్లో కన్నా.. మావోయిస్టుల కారణంగానే చనిపోయిన సైనికులే ఎక్కువ.. అంటూ ట్రైలర్‌లో వచ్చిన డైలాగ్స్ ఇంట్రెస్టింగ్‌గా సాగాయి.

# 13వ పెళ్లి వేడుకల్లో అల్లు అర్జున్

## - భార్య స్నేహ వల్లనే నా ఎదుగుదల అంటూ ఎమోషన్

అల్లు అర్జున్, స్నేహారెడ్డిల 13వ పెళ్లి రోజు సందర్భంగా ఈ జంటకు సోషల్ మీడియాలో శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. బుధవారం ఈ జంట హ్యాపీ మ్యారేజ్ డేను సెలబ్రేట్ చేసుకుంది. పెళ్లిరోజును పురస్కరించుకుని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా సోషల్ మీడియా వేదికగా 'నేను ఇంత గొప్పగా మారడానికి నీతో బంధమే కారణం' అని ఎమోషనల్‌గా ఓ పోస్ట్ చేశారు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. అంతేకాదు, ఈ పోస్ట్‌తో పాటు ఆయన షేర్ చేసిన ఫొటోలు కూడా టాక్ ఆఫ్ ద సోషల్ మీడియాగా మారాయి. అల్లు అర్జున్, అల్లు స్నేహారెడ్డిల వివాహం 2011లో జరుగగా.. వారికి అల్లు అయాన్, అల్లు అర్హ అనే ఇద్దరు సంతానం ఉన్నారు. అల్లు అర్జున్ హీరోగా 'గంగోత్రి' సినిమాతో పరిచయమై.. అంచెలంచెలుగా ఎదుగుతూ.. ఈ మధ్య వచ్చిన 'పుష్ప' సినిమాతో గ్లోబల్ స్థాయిలో గుర్తింపును సొంతం చేసుకున్నారు. 'పుష్ప' సినిమాలోని ఆయన నటనకు ప్రపంచమే నీరాజనాలు పలికింది. ఫలితంగా టాలీవుడ్‌కి ఇప్పటి వరకు రాని, లేని నేషనల్ బెస్ట్ యాక్టర్ అవార్డ్‌ను అల్లు అర్జున్ సాధించిపెట్టారు. అయితే ఈ కీర్తి ప్రతిష్టలకు కారణం తన భార్య స్నేహారెడ్డితో ఉన్న బంధమే కారణమంటూ అల్లు అర్జున్ తన తాజా పోస్ట్‌లో చెప్పుకొచ్చారు. 'హ్యాపీ యానివర్సరీ క్యూటీ.. మన పెళ్లి జరిగి 13 సంవత్సరాలు పూర్తయ్యాయి. నా ఈ అభివృద్ధికి నీతో ఈ బంధమే కారణం. నీ ప్రశాంతతతో నాకు బోలెడంత శక్తిని ఇచ్చావ్.. ఇలాంటి వార్షికోత్సవాలు ఎన్నో మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నాను..' అంటూ తన భార్యతో కలిసి దిగిన ఫొటోని, అలాగే తన పెళ్లి నాటి మరో ఫొటోని అల్లు అర్జున్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.



# రైతును నిండా ముంచిన రెవెన్యూ అధికారులు

- గుట్టు చప్పుడు కాకుండా ఒకరి భూమి మరొకరిపై రిజిస్ట్రేషన్
- బాధిత రైతు ఆందోళన
- లంచాలు ఇస్తే దేనికైనా సై అంటున్న రెవిన్యూ అధికారులు
- అవినీతికి పాల్పడ్డ అధికారులపై చర్యలకు ప్రజల డిమాండ్





**పాలేరు/తిరుమలాయపాలెం( ప్రశ్న న్యూస్ )** రెవెన్యూ అధికారుల అవినీతి అంతా ఇంతా కాదు ఒక్కొక్క అధికారి, సిబ్బంది అక్రమ మార్గంలో కోట్లల్లో సంపాదించి పెట్టుకున్నారు. ఇదే కాకుండా స్థలాలు సైతం బినామీ పేర్లతో నెంబర్ చెప్పలేనంత ఎకరాలలో అక్రమంగా సంపాదించారు. భూ సమస్యలు పరిష్కరించవలసిన రెవెన్యూ అధికారులు సమస్యలను అడ్డం పెట్టుకొని రైతులను ప్రజలను ముంచేస్తూ కోట్లు గడిస్తున్నారు అయినా ప్రభుత్వం చోద్యం చూస్తుంది తప్ప ఎక్కడ చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అభం శు భం తెలియని సన్నకారు రైతును రెవిన్యూ అధికారులు నిండా ముంచి ఆయన పేరు మీద ఉన్న 38 గుంటలు భూమిని మరి ఒకరి పేరు మీద భూమి నమోదు చేసి పాసుబుక్కులు ఇచ్చిన రెవెన్యూ అధికారులు బాధితులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామానికి చెందిన బత్తుల నరసింహారావు 2010 సంవత్సరంలో కొక్కిరేణి రెవెన్యూ పరిధిలోని సర్వేనెంబర్ 192 /అ నెంబర్ లో బత్తుల రంజిత్ వద్ద సుమారు 38 కుంటల భూమిని కొనుగోలు చేశాడు అప్పటినుండి బత్తుల నరసింహారావు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు ఇట్టి క్రమంలో అప్పటి కెసిఆర్ ప్రభుత్వం సంవత్సరాల తరబడి పెండింగ్ లో ఉన్న భూములకు హక్కు పత్రాలు పాసుబుక్కులు జారీ చేసేందుకు సాదా బైనామా పేరుతో తీసుకొచ్చిన భూ హక్కు పత్రాలను ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఎప్పటినుండో భూములు కొనుగోలు చేసిన వాటికి భూమి హక్కు పత్రాలు లేనివారు దరఖాస్తు చేసుకోగా అప్పటి రెవెన్యూ అధికారులు పాస్ బుక్కులు జారీ చేశారు. బత్తుల నరసింహారావు కొనుగోలు చేసిన భూమిని రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై ఎవరికి తెలియకుండా అదే సర్వే నెంబర్ లో ఉన్న మరొకరికి నోటీసు ఇచ్చి బత్తుల నరసింహారావుకు తెలియకుండా అప్పటి ఇంచార్జ్ తహసిల్దార్ కృష్ణవేణి వీఆర్వో గురుమూర్తి గ్రామ సేవకులు కలిసి నల్లమల్ల లక్ష్మి పేరు మీద 38 గంటల భూమిని ఎక్కించి పాసుబుక్కులు ఇచ్చారు. సాదా బైనమా కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ప్రజలు వెలిబుచ్చారు. ప్రతి గ్రామంలో ఇటువంటి సమస్యలు కోకో కోలలు మా భూమి తక్కువగా ఉన్నట్లు చూపిస్తుందని రైతులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కాలంలో తెలంగాణ ప్రభుత్వం రైతుబంధు మోదీ ప్రభుత్వం రైతు పెట్టుబడి సహాయం అందిస్తుండంతో నరసింహారావుకు ఆ డబ్బులు బ్యాంకులో జమ కాకపోవడంతో ఆన్ లైన్లో అనుమానం వచ్చి మీ సేవలో పరిశీలించగా 38 గంటల భూమిని నల్లమల్ల లక్ష్మి పేరు మీద భూమి ఉన్నట్లు తెలుసుకొని ఆయన మోసపోయాడని బాధితుడు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు లక్ష్మీ పేరు మీద ఉన్న భూమిని బత్తుల నరసింహారావు పేరు మీదకు నరసింహ రావు పేరు మీదకు మార్చాలని ఆయన వేడుకుంటున్నాడు మండల వ్యాప్తంగా అప్పటి తహసిల్దార్ కృష్ణవేణి సాదా బైనామాలు ఒకరి పేరు మీద ఉన్న భూమి మరొకరి పేరు మీద ఎక్కించి లక్షల రూపాయల లంచాలు దండుకున్నట్లు రైతుల ఆరోపిస్తున్నారు. ఇప్పుడు వచ్చే దరఖాస్తులన్నీ భూ సమస్యలు గా ఏర్పడ్డాయని రైతులు ఆరోపిస్తున్నారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కఠిన చర్యలకు సిద్ధమైన ప్రభుత్వం

## ఫోన్ ట్యాపింగ్ కేసు: డీఎస్పీ ప్రణీత్ రావు సస్పెన్షన్

- సస్పెన్షన్ ఆర్డర్‌లో సంచలన విషయాలు
- రాజన్న సిరిసిల్ల జిల్లాలో కుట్రపూరితంగా ఫోన్ల ట్యాప్






**సిరిసిల్ల (ప్రశ్న న్యూస్)** ఎస్ఐబీలో డీఎస్పీగా పనిచేసిన ప్రణీత్‌రావు బీఆర్ఎస్ హయాంలో విపక్ష నేతలు, ముఖ్యంగా కాంగ్రెస్ నాయకులు, ఇతర ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేసిన అంశంపై నిఘా విభాగం దర్యాప్తు ముమ్మరం చేసింది. చట్టవిరుద్ధంగా ఫోన్లను ట్యాప్ చేయడంపై సమగ్రంగా దర్యాప్తు జరుపుతోంది. ఫోన్ ట్యాపింగ్ విషయంలో ప్రణీత్‌రావు పాత్ర ప్రాథమికంగా రూఢీ అవ్వడంతో డీజీపీ రవిగుప్తా అతణ్ని సోమవారం సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే..! సస్పెన్షన్‌కు ముందు వరకు ఆయన సిరిసిల్లా జిల్లాలో డీసీఆర్‌బీ(ఫంక్షనల్ వర్టికల్స్) విభాగం డీఎస్పీగా విధులు నిర్వర్తించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రణీత్‌రావు స్పెషల్ ఆపరేషన్ టీం(ఎస్‌వోటీ)కి నేతృత్వం వహించారు. ఆ సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడి, నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లు డీజీపీ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులు స్పష్టం చేస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన రోజు.. ప్రణీత్‌రావు ఆధారాలను ధ్వంసం చేసినట్లు నిఘా విభాగం ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. ఆ రోజు ఓ ఎలక్ట్రిషియన్ సాయంతో సీసీ కెమెరాలను నిలిపివేసి, లాగర్ రూంలో ఉన్న 42 హార్డ్‌డిస్క్‌లను దహనం చేసినట్లు తేల్చింది. ఎస్‌వోటీ విభాగంలో ఉన్న డెస్క్‌టాప్‌లు, ల్యాప్‌టాప్‌లలోని సమాచారాన్ని కూడా తుడిచిపెట్టినట్లు నిర్ధారించింది. అప్పట్లో విపక్ష నేతలకు సంబంధించి సేకరించిన కాల్ డేటా రికార్డ్(సీడీఆర్)లు, ఐఎంఈఐ నంబర్లు.. ఇలా వందల సంఖ్యలో ఫైళ్లు, కీలకమైన డేటా ఆ కంప్యూటర్లలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ విషయాలను ప్రాథమికంగా నిర్ధారించుకున్నాకే.. ప్రణీత్‌రావును సస్పెండ్ చేసినట్లు సమాచారం. ఈ విచారణ పూర్తయ్యేదాకా ప్రణీత్‌రావును రాజన్న%--%సిరిసిల్ల జిల్లా దాటరాదని, ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో వెళ్లాల్సి వస్తే.. ఉన్నతాధికారుల అనుమతి తప్పనిసరి అని డీజీపీ జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ప్రణీత్‌రావు కుట్రపూరితంగా ఫోన్లను ట్యాప్ చేయడం వల్ల త్వరలో అతనిపై క్రిమినల్ కేసులను నమోదు చేసే దిశగా దర్యాప్తు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల ఫలితాల రోజు ఎస్ఐబీ కార్యాలయంలో సీసీ కెమెరాలను నిలిపివేసేందుకు ప్రణీత్‌రావుకు సహకరించిన ఎలక్ట్రిషియన్, ఇతర సిబ్బందినీ నిఘా విభాగం అధికారులు ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నారు. మరికొందరు సిబ్బంది పైనా శాఖాపరమైన చర్యలకు ఉన్నతాధికారులు రంగం సిద్ధం చేశారు.

### ఫోన్ ట్యాపింగ్ అంటే..?

ఫోన్ ట్యాపింగ్ అంటే అనుమతి లేకుండా మరొకరి సంభాషణ వినడం లేదా చదివటం వంటివి చేస్తే దానిని ఫోన్ ట్యాపింగ్ అంటారు. దీన్నే వైర్ ట్యాపింగ్ అని కూడా అంటారు. ఉదాహరణకు మీరు ఎవరితోనైనా ఫోన్‌లో మాట్లాడుతుంటే మూడో వ్యక్తి మీ ఇద్దరి సంభాషణను రికార్డ్ చేస్తే లేదా చదివినట్లయితే ట్యాపింగ్ చేయటం అని అంటారు.

### ట్యాపింగ్ చట్ట విరుద్ధమా..? కాదా..?

ఫోన్ ట్యాపింగ్ చట్టవిరుద్ధం. ఇది అన్ని సందర్భాల్లో కాదు. ఫోన్ ట్యాపింగ్ చేయడానికి ప్రభుత్వాలకు నిర్దిష్టమైన ప్రక్రియ, సరైన కారణాలు, ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రమే దీన్ని చేసేందుకు వీలు ఉంటుంది. ఉన్నతాధికారుల విజ్ఞప్తి మేరకు చట్టానికి లోబడి సంబంధిత సర్వీస్ ప్రొవైడర్. ఈ అవకాశాన్ని కల్పిస్తారు. దేశ సార్వభౌమత్వం, సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణ, విదేశాలతో సత్సంబంధాల నిర్వహణతోపాటు ఏదైనా నేరాన్ని అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం, లేదా కేంద్ర ప్రభుత్వం కాల్స్‌ను ఇంటర్‌సెప్ట్ చేయవచ్చు. ఈ సమాచారాన్ని కావాలంటే ఏదైనా కంప్యూటర్‌లో కూడా స్టోర్ చేస్తారు.

### చట్టాలు ఉన్నాయా..?

మన దేశంలో చూస్తే ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ - 1885 ప్రకారం ఫోన్ ట్యాపింగ్ గురించి చెబుతుంది. ఈ చట్టంలోని సెక్షన్ - 5(2) ప్రకారం... దేశ సార్వభౌమత్వం, సమగ్రత, శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజాశ్రేయస్సు వంటి అంశాల్లో రాష్ట్రాలు లేదా కేంద్ర ప్రభుత్వం ట్యాపింగ్ చేసే వీలు ఉంటుంది. ఇందుకోసం ప్రభుత్వం చాలా అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కేంద్ర హోంశాఖ కీలక పాత్ర పోషిస్తోంది. దీనికి పెద్ద ప్రక్రియే ఉంటుంది. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ చట్టం-2000లోని సెక్షన్ 69 కూడా ట్యాపింగ్ కు సంబంధించి పలు అంశాలను చెబుతోంది. ఇక కాల్స్‌ను రికార్డు చేయడానికి లేదా ఇంటర్‌సెప్ట్ చేయడానికి కేంద్ర ప్రభుత్వ విషయంలో కేంద్ర హోం శాఖ కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం విషయంలో రాష్ట్ర హోం శాఖ కార్యదర్శి అనుమతి తప్పనిసరి. ప్రైవేటు వ్యక్తులు, ప్రైవేటు సంస్థలు కూడా ప్రత్యేక సాఫ్ట్ వేర్లు రూపొందించి ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడే అవకాశం ఉంటుంది. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు ఇండియన్ టెలిగ్రాఫ్ చట్టంలోని సెక్షన్ 26 (బి) ప్రకారం.. ఫోన్ ట్యాపింగ్‌కు గరిష్ఠంగా మూడేళ్ల వరకూ జైలు శిక్ష విధిస్తారు. ఇలా చేస్తే పౌరుడి గోప్యత హక్కును ఉల్లంఘించటం కిందకు వస్తుంది. కఠిన చర్యలకు పూనుకున్న ప్రభుత్వం

## రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో హైదరాబాద్ యువకుడు మృతి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రష్యా - ఉక్రెయిన్ యుద్ధంలో హైదరాబాద్ కు చెందిన యువకుడు మృతి చెందాడు. పాతబస్తీకి చెందిన మహ్మద్ అఫ్సాన్ (30) అనే వ్యక్తి ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరఫున పోరాడుతూ ప్రాణాలు కోల్పోయినట్లు అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందింది. అఫ్సాన్ మృతి విషయాన్ని అధికారులు బుధవారం వెల్లడించారు. అఫ్సన్ ను హెల్పర్ ఉద్యోగం కోసం ఏజెంట్లు హైదరాబాద్ నుంచి రష్యా తీసుకెళ్లారు. అక్కడ ఉద్యోగం విషయంలో మోసపోవడంతో అఫ్సన్ రష్యన్ ఆర్మీలో బలవంతంగా చేరాల్సి వచ్చినట్లు తెలుస్తోంది. అయితే, రష్యా సైన్యానికి సహాయ సిబ్బందిగా పని చేస్తోన్న దాదాపు 20 మంది భారతీయులను స్వదేశం తీసుకొచ్చేందుకు తాము ప్రయత్నిస్తున్నట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపిన కొద్ది రోజులకే ఈ విషాదం వెలుగుచూసింది. మరోవైపు, అఫ్సాన్ ను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు సాయం చేయాలని అతని కుటుంబం ఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఓవైసీని సంప్రదించింది. దీంతో ఆయన చొరవతో మాస్కోలోని భారత రాయబార కార్యాలయాన్ని సంప్రదించగా అఫ్సాన్ చనిపోయినట్లు అక్కడి అధికారులు ధ్రువీకరించారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. అఫ్సాన్ మృతదేహాన్ని హైదరాబాద్ తీసుకు రావాలని కుటుంబ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా, ఈ ఘటనపై మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విచారం వ్యక్తం చేశారు. 'ఇది నిజంగా బాధాకరం. హైదరాబాద్ కు చెందిన మహ్మద్ అఫ్సాన్ కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. మోసపోయిన, విషాద పరిస్థితుల్లో చిక్కుకున్న తెలంగాణ యువకులను తిరిగి స్వస్థలాలకు చేరేలా సహాయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నా.' అంటూ ట్వీట్ చేశారు.

## సైఫాబాద్ పీఎస్ పరిధిలో కారులో మంటలు

- పెట్రోల్ కొట్టిస్తుండగా కారులో మంటలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** అసలే వేసవి కాలం మొదలైంది. వాహనదారులు చాలా జాగ్రత్తగా ఉండాలి. లేకపోతే అకస్మాత్తుగా వాహనాలలో మంటలు రావడం వేసవికాలంలో అధికంగా జరుగుతుంటాయని తెలిసిందే. హైదరాబాద్‌లో బుధవారం మధ్యాహ్నం ఇలాంటి ఘటనే జరిగింది. లక్డికపూల్ చౌరస్తా వద్ద ఓ కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కొన్ని నిమిషాల్లోనే కారు మంటల్లో కాలి బూడిదైంది. పక్కనే పెట్రోల్ బంక్ ఉండటంతో చుట్టు పక్కల ఉన్న వారు ప్రాణ భయంతో పరుగులు తీశారు. నగరంలోని సైఫాబాద్ రోడ్డులో ఓ కారు బుధవారం (మార్చి 6న) మధ్యాహ్నం మాసబ్ ట్యాంక్ నుంచి లక్డీకపూల్ వైపు వెళ్తోంది. చౌరస్తా వద్ద హెచ్‌పీ పెట్రోల్ బంకులో ఇంధనం కొట్టిస్తుండగా అకస్మాత్తుగా ఆ కారు నుంచి పొగలు వచ్చాయి. అప్రమత్తమైన డ్రైవర్ వెంటనే కారును రోడ్డు అవతలివైపు తీసుకెళ్లి నిలిపివేసి, వాహనం నుంచి దిగడంతో ప్రాణాపాయం తప్పింది. కొన్ని నిమిషాల్లోనే కారు మంటల్లో కాలిపోయింది. ఈ షాకింగ్ ఘటన సైఫాబాద్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. అయితే సమయస్ఫూర్తితో కారును పెట్రోల్ బంకు నుంచి దూరంగా తీసుకెళ్లడంతో ప్రాణ నష్టంతో పాటు భారీ ఆస్తి నష్టం తప్పింది. బంక్ సిబ్బంది, స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని కారు మంటల్ని ఆర్పివేశారు. కానీ అప్పటికే మంటల్లో కారు మొత్తం కాలిబూడిదైంది.

## ఉచితంగా ఎల్ఆర్ఎస్ చేయాల్సిందే

- తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ ధర్నాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఎల్ఆర్ఎస్ ను ప్రజలపై భారం మోపకుండా ఉచితంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు తెలంగాణ వ్యాప్తంగా ధర్నాలు చేసారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ నాయకులు ఒకమాట ఇప్పుడు ప్రభుత్వంలో ఒక మాట మాట్లాడుతున్నారని ఆరోపించారు. ఎల్ఆర్ఎస్ ఉచితంగా అమలు చేయాలి లేదంటే ముఖ్యమంత్రి, మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మీరు అన్న 100 రోజులు పూర్తి కావస్తోంది ఇక హామీలు అమలయ్యేవరకు మీ వెంట పడుతాం ప్రజాక్షేత్రంలో నిలదీస్తామని హెచ్చరించారు.

### 25 లక్షల మందిపై 20 వేల కోట్ల భారం

రాష్ట్రంలోని 25 లక్షల మంది ఎల్ఆర్ఎస్ లబ్దిదారులపై సుమారు 20 వేల కోట్ల భారం మోపేలా కాంగ్రెస్ ప్రభుత్వము తీసుకున్న ఎల్ఆర్ఎస్ నిర్ణయానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ అన్ని చోట్లా ధర్నాలు చేపట్టింది. గతంలో ఎల్ఆర్ఎస్(ఎల్ఆర్ఎస్) వద్దు, భూములను ఉచితంగా క్రమబద్ధీకరిస్తామన్న కాంగ్రెస్ పార్టీ నేడు మాట తప్పడంపై బీఆర్ఎస్ శ్రేణులు భగ్గుమన్నారు. నాడు అడ్డగోలుగా మాట్లాడిన నేటి కాంగ్రెస్ మంత్రులు, ఇప్పుడు నోరు ఎందుకు విప్పడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్ అంటే ప్రజల నుంచి డబ్బులు దోచుకోవడమే అన్న కాంగ్రెస్ నేతలు..ఇప్పుడు ప్రజల నుంచి ఎందుకు డబ్బులు దోపిడీ చేస్తున్నారో చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఎల్ఆర్ఎస్‌ను నిరసిస్తూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆందోళన కార్యక్రమాలు చేపట్టారు. ధర్నాలు, రాస్తారోకోలతో హోరెత్తించారు. నాడు ఇచ్చిన హామీ మేరకు ఎల్ఆర్ఎస్‌ను ఉచితంగా చేయాలని డిమాండ్ చేశారు. ఉచితంగా అమలు చేసే వరకు ప్రజల తరఫున ప్రభుత్వంపై పోరాడుతామని నినదించారు.

### కాంగ్రెస్ హామీలు అమలు చేయాల్సిందే

కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చింది. మేము అధికారంలోకి వచ్చి నెల కూడా కాలేదు అన్నారు ఇప్పుడు మీరు అన్న 100 రోజులు కూడా ఐపోతున్నాయి. ఇక ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసేవరకు ప్రజా క్షేత్రంలో నిలదీస్తూనే ఉంటామని నేతలు హెచ్చరించారు. మూడు నెలలు అయినా రైతులకు ఇంకా రైతు బంధు పడలేదు మహాలక్ష్మి ఊసేలేదు,చేయూత పెన్షన్ మరిచిపోయారన్నారు. అధికారం లోకి వచ్చి కాంగ్రెస్ అమలు చేసింది ఉచిత బస్సు ప్రయాణం ఒకటే. అందులోనూ ఉచిత బస్సు తో కూడా ప్రజలు ఇబ్బంది పడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ ను ,బి అర్ ఎస్ పార్టీని బొంద పెడుత అంటూన్న రేవంత్ రెడ్డి నీ హామీలు అమలు చేయకుంటే ప్రజలే నిన్ను బొంద పెడుతారని హెచ్చరించారు.

### ఒక్కొక్కరిపై లక్ష భారం

ఒక్కో ఫ్లాట్‌పై లక్ష వసూలుకు ప్లాన్ చేస్తున్నారని.. ఎల్ఆర్ఎస్ వల్ల 25 లక్షల మందికి నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ నేతలంటున్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ తీసుకొచ్చినప్పుడు నానా యాగీ చేసి మెమొస్తే ఉచితంగా చేస్తాం అని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ప్రజలపై సుమారు 20 వేల కోట్ల భారం వేయడానికి సిద్ధమైందని విమర్శించారు. ఉచితంగానే ఎల్ఆర్ఎస్ ను వర్తింపజేసేవరకు పోరాటం ఆపేది లేదన్నారు. ఎల్ఆర్ఎస్ ఉచితం గా అమలు చేయించుకుంటే సిఎం రేవంత్ రెడ్డి తో పాటు ఉత్తం కుమార్ రెడ్డి,సీతక్క ,కోమటి రెడ్డి,డిప్యూటీ సి.ఎం బట్టి విక్రమార్క లు రాజీనామా చేయాలన్నారు. కాలం ఎప్పుడు ఒకలా ఉండదు మా టైం కూడా వస్తుంది..మా కార్యకర్తలను ఇబ్బంది పెట్టే ప్రతి ఒక్కరి పెరు రాసిపెట్టుకుంటామని హెచ్చరించారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588